డిజిటల్ న్యూస్ పేపర్

మంగళవారం 14, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"



పాఠకులకు, కుటుంబ సభ్యులకు,
శ్రేయోభిలాషులకు

## సంక్రాంతి

శుభాకాంక్షలు



సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు
## సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు
నేడు సంక్రాంతి పండగ సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (బుధవారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం..
- ఎడిటర్

సదర్ సమరం

# కమలదళపతిగా సుజనా?

- మంత్రి, ఎమ్మెల్యేల మద్దతు ఆయనకే?
- రేసులో ఎమ్మెల్యే పార్థసారథి
- ఆయనకు లక్ష్మణ్ దన్ను?
- పోటీలో సురేష్‌రెడ్డి, మాధవ్, రఘురామ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జయప్రకాష్ నారాయణ
- సుజనా వైపే నాయకత్వం మొగ్గు?
- టీడీపీ-జనసేనతో సమన్వయం కోసమేనా?
- ఆర్థికభారం తప్పించుకునేందుకేనా?
- ఈ నెలాఖరుకు ఎంపిక

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఏపీ కమలదళపతి రేసు వేడెక్కుతోంది. ఈ నెలాఖరులో బీజేపీ అధ్యక్ష పదవి ఖరారు కానుంది. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్ష పదవికి ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన వెంటనే రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించనున్నారు. పేరుకు జిల్లా అధ్యక్షుల అభిప్రాయాలు తీసుకున్నప్పటికీ, అంతిమంగా జాతీయ నాయకత్వమే అధ్యక్షుడిని ఎంపిక చేస్తుందనేది బహిరంగ రహస్యమే.

ఈ క్రమంలో పలువురు సీనియర్ నాయకులు అధ్యక్ష పదవి కోసం ఎదురుచూస్తున్నారు. వీరిలో విజయవాడ ఎమ్మెల్యే, కేంద్రమాజీ మంత్రి సుజనా చౌదరి ముందువరసలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్న నేపథ్యంలో, అధికారపార్టీతో సమన్వయం చేసుకునేందుకు సుజనా సరైన వ్యక్తి అని కేంద్రనాయత్వం భావిస్తున్నట్లు సమాచారం. పైగా ఇప్పటి క్లిష్ట పరిస్థితిలో టీడీపీ-జనసేనతో సమన్వయం అవసరమని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. వివాదరహిత నాయకుడు, పార్టీని అన్ని రంగాల్లో సమర్థవంతంగా నడిపించగలరన్న నమ్మకంతో ఆయనను రాష్ట్ర మంత్రితో పాటు, ఎమ్మెల్యేలు కూడా సమర్థిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. సుజనా చౌదరి సైతం తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే, పార్టీపై ఆర్థికభారం




లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారని చెబుతున్నారు. ఇక మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత మాధవ్ కూడా అధ్యక్ష పదవి కోసం సీరియస్‌గా ప్రయత్నిస్తున్నారు. నిజానికి ఈయన పేరు గతంలో కూడా ప్రముఖంగా వినిపించింది. ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన మాధవ్‌కు ప్రముఖుల మద్దతు అంతగా లేదంటున్నారు. గతంలో ఆయనను సమర్థించిన సంఘ్.. ఈసారి ఆయన పట్ల పెద్దగా సుముఖంగా లేదంటున్నారు. పైగా ఆయనకు పార్టీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు మద్దతులేదన్న ప్రచారం జరుగుతోంది. సీనియర్ నేత, గతంలో రాష్ట్ర స్థాయిలో వివిధ పదవులు నిర్వహించిన కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు సురేష్‌రెడ్డి కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. ఆయన జిల్లా పార్టీ నేతలకు ఫోన్ చేసి, తనకు మద్దతునీయమని కోరుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి సీనియర్ నాయకుడయిన సురేష్‌రెడ్డికి ఎప్పుడో అవకాశం రావలసి ఉన్నప్పటికీ, ఆయన వెంకయ్యనాయుడు వ్యతిరేకవర్గం కావడంతో, ఆ అవకాశాలు దక్కకుండా పోయింది. గతంలో ఆయన అధ్యక్ష పదవి కోసం ప్రయత్నించిన సందర్భంలో.. వెంకయ్య వ్యతిరేక కోణంలో, సోము వీర్రాజు కూడా సురేష్‌రెడ్డికి మద్దతుగా నిలిచారు.

తాజాగా ఎమ్మెల్యే పార్థసారథి కూడా అధ్యక్ష పదవి కోసం సీరియస్‌గా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆయనకు బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, ఎంపి డాక్టర్ లక్ష్మణ్ మద్దతు బలంగా ఉన్నట్లు చెబుతున్నారు. బీసీ కార్డుతో అధ్యక్ష పదవి దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్న పార్థసారథికి, ఇటీవలి ఎంపీ ఎన్నికల్లో టీడీపీ ఎంపీ టికెట్ లభించింది. దానితో బీజేపీకి రాజీనామా చేసిన పార్థసారథి వ్యవహారం, పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

ఈలోగా రంగంలోకి దిగిన పురందేశ్వరి టీడీపీ నాయకత్వంతో చర్చించి, పార్థసారథికి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించారు. అయితే ఈయనకు ఎమ్మెల్యేలుగానీ, పార్టీ సీనియర్ల నుంచి గానీ పెద్దగా మద్దతులేదంటు న్నారు. మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు మాత్రం ఆయనకు మద్దతునిస్తున్నారన్న ప్రచారం ఉంది.

నిజానికి పార్థసారథి బీసీ కార్డుతో అధ్యక్ష పదవి ఆశిస్తున్నప్పటికీ.. ఒకవేళ బీసీకి అధ్యక్ష పదవి ఇవ్వదలచుకుంటే ఆర్గనైజేషన్‌లో తొలి నుంచి ఉన్న మాధవ్‌కు అవకాశం ఇస్తారే తప్ప, చివరి నిమిషంలో పార్టీకి రాజీనామా చేసిన సారథికి ఎందుకు ఇస్తారన్న ప్రశ్నలు బీసీ నేతల నుంచి వినిపిస్తున్నాయి.

ఇదిలాఉండగా చాలాకాలం పాటు ఢిల్లీలో పార్టీ సమన్వయకర్తగా వ్యవహరించిన సీనియర్ నేత పురిఘళ్ల రఘురామ్ కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. తనకు అధ్యక్ష పదవి కావాలని ఆయన ఇటీవల పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను కోరారు. జాతీయ నాయ త్వంతో సన్నిహితంగా వ్యవహరిస్తారనే పేరున్న రఘురామ్, గత ఐదేళ్ల మిగతా.. 2లో



## చంద్రబాబు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

మంగళగిరి,మహానాడు

తెలుగువారికి విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో విరాజిల్లే పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నా మరిచిపోని మన సంప్రదాయాలను ఒడిసి పట్టాలని ఆకాంక్షిస్తున్నాను. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈరోజు శాస్త్రపరంగా అన్ని విధాలుగా ప్రాముఖ్యత కలిగినది. అందుకే మన పెద్దలు చెప్పిన సంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతిని మరింత ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక మారు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల ఆటల పోటీలో పాల్గొన్న నారా దేవాంశ్

## రాజధానిపై 'వక్ఫ్' బాంబు

- హైదరాబాద్‌లో బడుగులపై కాంగ్రెస్ సర్కారు మరో పిడుగు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అట్లుంటది మల్ల.. అర్థమవుతుందా?
- మీ ఇల్లు, జాగా మీదేనా ఒకేసారి చెక్ చేసుకోండి
- ఈస్ట్ సిటీపై వక్ఫ్‌బాంబ్
- చక్రబంధంలోకి 20 వేల ఇండ్లు
- 100 కాలనీలకు ముప్పు
- వేలాది ఎకరాలు వక్ఫ్‌బోర్డ్ భూములుగా గుర్తింపు
- మూడు నెలల క్రితమే రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తూ ఉత్తర్వులు
- మౌలాలి, అన్నోజిగూడ, రాంపల్లి, మేడిపల్లి, పలు కాలనీలు
- పర్మిషన్లు, పన్నులు కట్టిన ఇండ్లూ నిషేధిత జాబితాలోకి!
- హైడ్రాతో తేరుకోకముందే సర్కార్ మరో పిడుగు
- తూర్పు హైదరాబాద్ రియల్‌ఎస్టేట్‌కు చావుదెబ్బ

3లో

## నారావారిపల్లెలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరం

- గ్రామస్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న సీఎం, కుటుంబ సభ్యులు
- చిన్నారులు, మహిళలకు క్రీడల పోటీలు - బహుమతుల అందజేత
- స్వగ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సీఎం

నారావారిపల్లె, మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెలో ఆదివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడు కల్లో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేష్, నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, బాలకృష్ణ చిన్నల్లుడు ఎంపీ శ్రీభరత్, చిన్నకుమార్తె తేజస్వినితో పాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామానికి చెందిన



చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు బెలూన్ బ్లాస్టింగ్ (కాలికి బెలూన్ కట్టి తొక్కడం), గేమ్ గన్నీబ్యాగ్స్ (గోనె సంచుల్లో నిల్చుని పరిగెత్తడం) వంటి ఆటల పోటీలను సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్‌బాబు ప్రారంభించి తాను కూడా పాల్గొన్నారు. చిన్నారులు ఆటలు ఆడుతున్న సమయంలో సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని సీఎం అభినందించారు. అందరినీ ఆప్యా యంగా దగ్గరకు తీసుకుని వారి పేరు, ఏం చదువుతున్నారు, ఇతర వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం పిల్లలందరికీ బ్యాగులను బహుమతిగా అందించారు. మహిళలకు భువనేశ్వరి, బ్రాహ్మణి ముగ్గుల పోటీలు నిర్వహించారు.

పోటీల్లో విజేత లుగా నిలిచిన వారికి నగదు బహుమతితో పాటు పాల్గొన్నవారందరికీ బహుమతులు అందించారు. అనంతరం పలువురు బాధితులు, దివ్యాంగులు, వృద్ధులు తమ సమస్యలపై సీఎంకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.





## కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ
- ప్రత్యేక అతిథిగా చిరంజీవి

ఢిల్లీ,మహానాడు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఈ సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, చిరంజీవి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సంబరాలకు కేంద్రమంత్రులు, పీవీ సింధు, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి వంటి వివిధరంగాల ప్రముఖులు హాజరయ్యారు.

ప్రముఖ సినీగాయని సునీత తన పాటలతో అందరినీ అలరించారు. ప్రధాని మోదీతో కలిసి చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేశారు. కిషన్ రెడ్డి ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఇక, సంక్రాంతి వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ


- పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్ష




హైదరాబాద్,మహానాడు: పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయ పడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణనుబలమైనఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని అన్నారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఐటీ పరిశ్రమల శాఖ మిగతా.. 2లో




02 రేవంత్.. రుణమాఫీ దమ్మీ చెక్కులు ఇస్తున్నారా?



03 తిరుమల.. వ్యాపారమయిపోయింది!



07 తిరుమల బౌద్ధ క్షేత్రం కానేకాదు



04 ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్




## పండుగ పూటా ప్రజాసేవలోనే..

- సంక్రాంతి వేడుకలకు కుటుంబ సమేతంగా సొంతూరుకి సీఎం
- క్షణం తీరిక లేకుండా అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలకు హాజరు
- సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- మహిళల స్వయం ఉపాధికి ఈ-ఆటోలు అందజేత
- అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల మానసిక వికాసానికి కేర్ అండ్ గ్రో సంస్థతో ఒప్పందం

నారావారిపల్లె, మహానాడు: సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా స్వగ్రామం నారావారిపల్లె వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడా తీరిక లేకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. సాధారణ రోజుల్లో పాలన వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే సీఎం చంద్రబాబు పండుగ పూట కూడా ఏమాత్రం విశ్రాంతి లేకుండా గడిపారు. ఉదయం స్థానిక నేతలతో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం సొంతగ్రామం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ గ్రామాలకు అవసరమైన రోడ్లు, విద్యుత్ కేంద్రాలు, పాఠశాల భవనాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.

### నాణ్యమైన నిత్యవసరాలకై ఒప్పందం

మహిళా సంఘాలకు చౌకైన, నాణ్యమైన నిత్యావసర సరుకులు అందజేసేందుకు ఈజీ మార్ట్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఈజీ మార్ట్ ద్వారా పలువురు మహిళలు అవగాహన కలిగేలా ఆన్లైన్‌లో నిత్యవసర సరుకులు కొనుగోలు చేశారు. మొత్తం ఎన్ని మార్టులు ఉన్నాయని మార్ట్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించగా.. ప్రస్తుతానికి కుప్పంలో ఈజీ మార్ట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, త్వరలో తిరుపతి జిల్లా అంతటా మార్టుల ఏర్పాటు మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, జనవరి 2025 ||

# కమలదళపతిగా సుజనా?

**మొదటి పేజీ తరువాయి..**

నుంచి తన భీమవరం నియోజకవర్గంపై దృష్టి సారిస్తున్నారు. వెంకయ్యనాయుడు ఢిల్లీలో చక్రం తిప్పిన రోజుల్లో తెలుగువారైన సత్యకుమార్, రఘురామ్ పేర్లు అక్కడ ప్రముఖంగా వినిపించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎవరు ఢిల్లీకి వెళ్లినా వారిద్దరినీ తప్పనిసరిగా కలిసేవారు. తనకు అధ్యక్ష పదవి ఇవ్వలేని పక్షంలో జాతీయ కమిటీలో స్థానం కల్పించాలని అభ్యర్థించినట్లు తెలుస్తోంది.

ఇక మరో సీనియర్ నాయకుడు- పార్టీ అధికార ప్రతినిధి జయప్రకాష్ నారాయణ కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. బీజేపీలో తొలి నుంచి అంకితభావంతో పనిచేస్తున్న కమ్మ వర్గానికి చెందిన నాయకుల్లో ఒకరైన జేపీకి, జాతీయ నాయ త్వంతో సన్నిహిత సంబంధాలున్నాయి. నిజానికి టీడీపీ నుంచి చాలామంది కమ్మ నాయకులు బీజేపీలో చేరినప్పటికీ, తొలి నుంచి బీజేపీతో అంటిపెట్టుకున్న ఇద్దరు ముగ్గురు కమ్మనేతల్లో జేపీ ఒకరు.

ప్రస్తుతం అధ్యక్ష పదవి ఆశిస్తున్న 45-60 ఏళ్ల మధ్య ఉన్న ఒకరిద్దరు నేతల్లో జేపీ ఒకరు. పార్టీ ఓడిపోతుందని తెలిసినప్పటికీ నాయకత్వం ఆదేశాలను గౌరవించిన ఆయన, గతంలో గుంటూరు ఎంపి సీటుకు పోటీ చేశారు. ఇటీవలి ఎన్నికల్లో ఆయన పనిచేసిన గుంటూరు సీటు పొత్తులో టీడీపీకి వెళ్లిపోయింది. తర్వాత ఆయనకు నామినేటెడ్ పదవి వస్తుందని చాలామంది ఆశించారు. అయితే ఆయనకు బదులు లంకా దినకర్‌కు చైర్మన్ పదవి దక్కింది. సంఘ్‌కు విశ్వసనీయుడైన జేపీకి వివాదరహితుడు, మంచి సమన్వయకర్తగా పేరుంది. అయితే పురందేశ్వరి, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్‌ల రాకతో.. పార్టీలో తొలి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తున్న జేపీకి, కులం కోణంలో ఇటీవలి కాలంలో అవకాశాలు రాకుండా పోయాయన్న భావన పార్టీ వర్గాల్లో లేకపోలేదు.

కాగా రాష్ట్ర నాయకుడైన విష్ణువర్దన్‌రెడ్డి కూడా అధ్యక్ష పదవి ఆశిస్తున్నారు. తొలి నుంచి పార్టీలో వివిధ పదవులు నిర్వహించిన విష్ణుకు..బలమైన లాబీయిస్టు అన్న పేరున్న సంగతి తెలిసిందే. అయితే ఆయనకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మద్దతు ఉందన్న ప్రచారం ఉంది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి పోటీ చేసిన సందర్భంలో, విష్ణువర్దన్‌రెడ్డి ఆయనకు ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఇక అంతర్గతంగా సంఘటనా మంత్రి మధుకర్ మద్దతు కూడా లే కపోలేదని చెబుతున్నాయి. కన్నా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మధుకర్, సోమువీర్రాజు, విష్ణువర్దన్‌రెడ్డి ఒక వర్గంగా వ్యవహరించిన విషయం బహిరంగమేనంటున్నారు.

అయితే విష్ణుకు రాష్ట్ర అధ్యక్ష పదవి వచ్చే అవకాశం ఏమాత్రం ఉండదని, అందుకు కారణం.. ఆయనపై టీడీపీ వ్యతిరేకి అన్న ముద్ర ఉండటమేనని విశ్లేషిస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు విష్ణు.. టీడీపీ, చంద్రబాబునాయుడుపై విరుచుకుపడేవారని, చివరకు పొత్తును భగ్నం చేసేందుకు, 70 సీట్లు ఇస్తేనే టీడీపీతో పొత్తు ఉంటుందని ప్రకటించిన వైనాన్ని పార్టీ వర్గాలు గుర్తు చేస్తున్నారు. ఈ కారణంగా ఆయనకు ఢిల్లీ స్థాయిలో పలుకుబడి ఉన్నప్పటికీ, టీడీపీ అభ్యంతరాల దృష్ట్యా అధ్యక్ష పదవి వచ్చే అవకాశాలు తక్కువేనంటున్నారు.



నారావారిపల్లెలోని తన స్వగృహం వద్ద ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# రేవంత్.. రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా?

- ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకే దిక్కు లేకపోతే ఎలా?
- మీరు ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు?
- పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను.
- దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా?
- కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయి?
- కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు.
- 90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.
- మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం.
- బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి.
- మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మంటారా? మీ ప్రగతి భవన్‌కి రమ్మంటారా?
- సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మహానాడు:** రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ అడుగడుగునా రైతులను దగా చేస్తున్నది. మహబూబ్ నగర్ జిల్లాలో రైతు విజయోత్సవాలలో 2750 కోట్లు రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి విడుదల చేశారు. రెండు నెలల కిందట రైతు రుణమాఫీ కోసం ఇచ్చిన చెక్కు ఇప్పటివరకు ఇంకా సంగారెడ్డి రైతులకు చేరలేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకే దిక్కు లేకపోతే ఎలా నవంబర్ 30న ముఖ్యమంత్రి చెక్కిస్తే ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదు.

ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి అయినంక కూడా డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి గారు? రైతులను ప్రజలను మోసం చేయడమే మీ లక్ష్యం. మీరు ఇచ్చిన చెక్కుకు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు? అందరికీ రుణమాఫీ అని కొందరికి మాత్రమే చేశారు.

రెండు లక్షల పైన రుణమున్న రైతులు ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం ఆ పైన ఉన్న అప్పును కట్టారు.ఇంకా వారికి రుణమాఫీ కాలేదు. పంటల బీమా విషయంలో కూడా రైతులను దగా చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మోసం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఉపాధి హామీ కూలీలను కూడా దగా చేస్తున్నారు. అడుగడుగునా రైతులను మోసం చేస్తూ రైతు వ్యతిరేక ప్రభుత్వమని వారు చెప్పకనే చెప్తున్నారు.

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళుతున్న అన్నదమ్ములకు, అక్క చెల్లెలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. పోయినసారి ఎన్నికల ముందు మీరందరూ ఊర్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. మనమందరం వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళం . మీరు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు రైతులకు రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాన్ని గ్రహించండి. రుణమాఫీ కానీ రైతుల బాధలు అడిగి తెలుసుకోండి, బోనస్ విషయంలో రైతులను ఎలా మోసం చేశారో అడగండి. రైతు భరోసా ఎగ్గొట్టిండు అన్న విషయాన్ని తెలుసుకోండి.

రైతులతో మాట్లాడి చర్చించి ఈ వాస్తవాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను. రైతు భరోసా 15000 చేస్తామని చెప్పి మోసం. వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలు అని చెప్పి మోసం. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి మోసం. పంటలకు బీమా అని చెప్పి మోసం. రైతు రుణమాఫీ అందరికీ చేస్తామని మోసం.

రైతులందరం కలిస్తే ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలన్నీ అమలు చేసుకోవచ్చు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకు నెలకు ?1000 చొప్పున సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పారు. వ్యవసాయ కూలీలను గుర్తించేది ఎలా? మన రాష్ట్రంలో 50 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు.

ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు నువ్వు పని చేసి ఉంటేనే కూలిగా గుర్తిస్తారు అంట. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది. రైతు భరోసా పథకం కింద ఒక



పంటకు 6000 ఇస్తామన్నారు. ఐదుగుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి 1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద 12000 ఇవ్వం అంటున్నాడు సీఎం.

ముఖ్యంగా దళితులు గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వము అని అంటున్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది 1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు.

10 గుంటలు ఉన్న రైతు విషయంలో ఇదే రైతు భరోసా కింద వచ్చేది 3000, నష్టపోయేది 12,000. 30 గుంటల భూమి ఉన్న రైతుకు రైతు భరోసా కింద వచ్చేది 9000 నష్టపోయేది 12000. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. ఇందులో ఎక్కువ శాతం దళితులు, గిరిజనులు,బీసీలు మాత్రమే ఉన్నారు. దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా? కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయి? కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు. 90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మెడ మీద తలకాయ ఉన్నవాళ్లు చేసే పనా ఇది?

పొద్దున లేస్తే మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం. పథకం అమలు చేసే సత్తా లేనప్పుడు తప్పు చేశామని ఒప్పుకోవాలి. చివరికి వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు. రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గోబెల్స్‌ను మించిపోతు న్నారు.. అప్పుల విషయంలో అబద్ధాలు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17వేల కోట్లు మాత్రమే.నిన్న నాగర్ కర్నూల్ లో భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కాలేదు అని, ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని అబద్ధాలు మాట్లాడాడు.

నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో 4000 కోట్లు ఖర్చుపెట్టి ఆరు లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు అందించాం. ఒక ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు అని అంటే ఆరున్నర లక్షల ఎకరాలు నీళ్లు అందుతున్న రైతులు ఏమనుకోవాలి భట్టి గారు? మీ హయాంలో పడావు బడ్డ భూములకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిళ్ల లిఫ్ట్ పెట్టి 40,000 ఎకరాలకు నీళు ఇచ్చాం. చెక్ డ్యాములు, చెరువులు బాగు చేసి నెట్టెంపాడు,బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. మీ విశ్వసనీయత మీరే తగ్గించుకున్న వారు అవుతారు భట్టి గారు. ప్రజల్లో గౌరవం కోల్పోతారు.

బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి. మధిరకు రమ్మంటారా, సెక్రటేరియట్‌కి రమ్మంటారా? మీ ప్రగతి భవన్‌కి రమ్మం టారా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమా?

# పండుగ పూటా ప్రజాసేవలోనే..

**మొదటి పేజీ తరువాయి..**

చేస్తామని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 15 మంది మహిళలకు స్వయంఉపాధి నిమిత్తం సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ-ఆటోల ద్వారా నెలకు ఆయిల్ రూపంలో రూ.12 వేల వరకూ ఆదా అవుతుందని సీఎంకు అధికారులు వివరించారు.

అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో 100 శాతం శారీరక, మానసిక, ప్రవర్తనా సంసిద్ధత తీసుకొచ్చేందుకు కేర్ అండ్ గ్రో సంస్థతోనూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్వాడీ కేంద్రాల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కుప్పంలో ప్రారంభించగా తల్లులు, అంగన్వాడీ టీచర్లు సంతృప్తిగా ఉన్నారని, చిన్నారులు కూడా యాక్టివ్‌గా వున్నారని సీఎం అన్నారు.





## అభివృద్ధి పనులకు శ్రీకారం

సొంతూరు నారావారిపల్లె నుంచే పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు.చంద్రగిరి మండలంలోని రంగంపేటలో రూ.1.10 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిజిటల్ క్లాస్ రూమ్‌లు,రూ.3.2కోట్లతో కందులవారిపల్లి, చిన్నరామాపురం, ఎ.రంగం పేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నారావారిపల్లెలో రూ. 4.27 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సోలార్ రూఫ్‌టాప్‌పై ప్రజలకు అవగాహన



కల్పిస్తున్నారా.., పాలసీపై పూర్తి అవగాహనతో ఉన్నారా అని అధికా రులను ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఇతరులకు కూడా 2 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ. 60 వేలు రాయితీ అందుతుందని, వెచ్చించిన మిగతా మొత్తాన్ని గ్రిడ్‌కు విద్యుత్ అందించడం ద్వారా ఐదారేళ్లలో తీర్చుకోవచ్చన్నారు. ఇచ్చిన పాలసీ అందరూ అర్థం చేసుకోవాలన్నారు.

## రైతులకు స్పింకర్లు, డ్రిప్ పంపిణీ

సూక్ష్మ సాగునీటి పథకంలో భాగంగా రైతులకు డ్రిప్‌లు, స్ప్రింకర్లు పంపిణీని చేపట్టారు. తిరుపతి జిల్లాలోని రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన సామగ్రి లారీలను జెండా ఊపి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# చంద్రగిరిలో చంద్రబాబు బిజీబిజీ

**చంద్రగిరి:** నియోజకవర్గ పరిధిలోని నారావారిపల్లి నందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, లబ్ధిదారులకు పలు సంక్షేమ కార్యక్రమాల కు చెందిన ఆస్తులను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. సీఎం వెంట రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా చర్యలు,తల్లులతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించే ఈ కార్యక్రమం కుప్పంలో మంచి ఫలితాలు ఇస్తోందని, ఇక్కడ కూడా మంచి ఫలితాలు రావాలని అన్నారు. ఇక్కడ జిల్లా మహిళ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, కేర్ అండ్ గ్రో ఫౌండర్ డా.



లోకేష్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సిఎం వెంట ఉన్నారు

ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా నారావారి పల్లి లోని ఇద్దరు రైతులకు డ్రిప్ పరికరాలను బలరాం నాయుడు, జ్యోతిలకు అందచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అధికారులకు సూచిస్తూ ఏపీఎంఐపి ప్రాజెక్టు కింద అర్హులైన అందరిని కవర్ చేయాలని సూచించారు. ఇక్కడ జిల్లా ఏపీఎంఐపి అధికారి సతీష్ ఉన్నారు.

నారావారి పల్లె నందు సుమారు రూ. 4.27 కోట్లతో నిర్మించనున్న 33/కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ కు శిలాఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేసిన ముఖ్యమంత్రి. ఇక్కడ సిఎండి ఏపీఎస్పీడీసీఎల్ సంతోష్ రావు ఉన్నారు. ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్ ఏర్పాటుతో కవర్ చేయాలని తెలుపుతూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

జాతీయ ఉపాధి హామీ పథకం కింద నారావారి పల్లి గ్రామ పరిధిలోని మూడు సచివాలయల పరిధిలో 26 అభివృద్ధి పనులు రూ. 3.21 కోట్ల పనులకు శిలాఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేసిన ముఖ్యమంత్రి. ఇక్కడ పిడి డ్వామా శ్రీనివాస ప్రసాద్ ఉన్నారు.

నారావారి పల్లె గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎ.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ కింద ఆదర్శవంతమైన పాఠశాలగా శ్రీసిటీ సౌజన్యంతో రూ.1.10 కోట్లతో అభివృద్ధి చేయుటకు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐ ఎఫ్ పి ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఎఐ రోబోటిక్ ల్యాబ్, క్రీడా సామాగ్రి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు శంఖుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

నారావారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాలలోని అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాన్ని కేర్ అండ్ గ్రో సామాజిక చైతన్య ప్రతినిధుల ద్వారా తిరుపతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు కొరకు ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయు ల మార్పిడి చేసుకున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మరియు కేర్ అండ్ గ్రో. ముఖ్యమంత్రి మాట్లాడుతూ

ఐదేళ్ల లోపు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడానికి ఒక ప్రాజెక్టుకు ఏంఓయు ను సంతకం చేశారనీ తెలుపుతూ సదరు కేర్ అండ్ గ్రో ద్వారా కుప్పం నందు 480 సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వహిస్తూ, పిల్లల మానసిక, శారీరక, విద్యా పరమైన అంశాలలో మెరుగ్గా ఫలితాలు వచ్చేలా చేపట్టిన మేఘన ఉన్నారు.

గ్రామీణ మహిళలు ఇంటి వద్ద నుండే కిరాణా షాపులకు వస్తువులను సరఫరా చేసి తద్వారా వారి ఆర్థిక స్థితి గతులు మార్చుకునే విధంగా సౌలభ్యం కల్పించడానికి ఈజిమార్ట్ (%జుఓఅ ఝుతీ%), డిఆర్డిఎ - వెలుగు సంస్థ మధ్య ఒప్పంద సంతకం చేసి ఎంఓయు లు మార్పిడి చేసుకోవడం జరిగింది... ఇందులో డిఆర్డిఎ వెలుగు పీడీ శోభన్ బాబు ఈజీమార్ట్ ఫౌండర్ అండ్ సీఈఓ వెంకట్ నల్లపాటి ఉన్నారు.

నారావారిపల్లి సమీపంలోని 5 గ్రామాల 200 మంది మామిడి



రైతులతో ఎఫ్ పి ఓ ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ పత్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. ప్రభుత్వ స్కీంల వినియోగంతో ఇన్ఫ్రాస్ట్రక్చర్, మార్కెటింగ్ అనుసంధానంతో బిగ్ బాస్కెట్, రిలయన్స్, ప్రాసెసింగ్ యూనిట్లకు నేరుగా మార్కెటింగ్ చేసుకోవడం వలన మధ్యవర్తులు లేకుండా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసుకుని ప్రైమరీ ప్యాకింగ్ అండ్ గ్రేడింగ్ చేసుకుని నేరుగా వారు అమ్ముకునేందుకు ఈ ఎఫ్పీఓ ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎం తెలిపారు.. ఇక్కడ ఎస్ పి ఓ లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి ఉన్నారు.

Sc డ్వాక్రా సంఘాల మహిళలకు డి ఆర్ డి ఏ - వెలుగు మరియు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నారావారిపల్లి నుండి సి.రామాపురం గ్రామాల లోని మహిళలకు 15 e - ఆటోలు ఒక లక్ష యాభై వేలు సబ్సిడీతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించారు. e- ఆటోల ద్వారా నెలకు 12,000 రూపాయల పెట్రోల్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ హితంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి ఉన్నారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి..**

మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. గత ఏడాది ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీ లు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.. అవి ఏయే దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారిగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడుల కు ముందుకు వచ్చాయి. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉందని తెలిపారు. కంపెనీల వారిగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు తో సీఎం చర్చించారు.

ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు ముఖ్యమంత్రి దావోస్ లో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటన లో ఉంటారు. సింగపూర్ లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలతో పాటు ఇతర పెట్టుబడులకు సంబంధించి సంప్రదింపులు జరుపుతారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు.

ఈ ఆరు రోజుల పర్యటనకు సంబంధించిన షెడ్యూలుతో పాటు, అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు.

03

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, జనవరి 2025





# తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి

- సంక్రాంతి పండుగ అందరూ ఘనంగా చేసుకోవాలి
- సంక్రాంతి సంబరాలను విజయవాడ స్వగృహమునందు ఘనంగా నిర్వహించిన మంత్రి కొలుసు పార్థసారథి- కమలా లక్ష్మి దంపతులు
- విజయవాడ స్వగృహము నందు సంక్రాంతి సంబరాలు సతీ సమేతంగా పాల్గొని భోగి మంటను ప్రారంభించిన మంత్రి పార్థసారధి గారు కమలా లక్ష్మీ

**విజయవాడ:** తెలుగువారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి కమలా లక్ష్మీ దంపతులు రంగ రంగ వైభవంగా విజయవాడలోని తమ స్వగృహము నందు నిర్వహించారు.

మొదటిగా మంత్రి దంపతులు భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించి గంగిరెడ్డిల భస్వన్న విన్యాసాలు తిలకించి భస్వన్న ఇచ్చే గౌరవ వందనం స్వీకరించి తిలకించారు. అనంతరం కమలా లక్ష్మీ గాలి పాతంగులను గాలిలోకి వదిలి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మంత్రివర్యుల దంపతులు తదనంతరం మంత్రి మాట్లాడుతూ తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు.

సంవత్సరం మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని,

ఇది రైతుల పండుగ అన్నారు. సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి పండుగ అని మంత్రి గారు పేర్కొన్నారు. సూర్య భగవానుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు.

# 'కమ్మ గ్లోబల్ ఫెడరేషన్' మరింత విస్తరణ

- వ్యవస్థాపకుడు జెట్టి కుసుమకుమార్

**తెనాలి, మహానాడు:** కమ్మవారు తరతరాలుగా సమాజానికి ఏం చేశారన్నది నేటి సమాజానికి తెలియాలని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు జెట్టి కుసుమకుమార్ అన్నారు. తెనాలి ఐతానగర్లోని జెట్టి శివరామకృష్ణ ప్రసాద్ స్వగృహంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ తెలుగు మహాసభల తరహాలో కుల పరంగా గత సంవత్సరం జులైలో ప్రపంచ కమ్మ మహాసభ నిర్వహించామని తెలిపారు.

ఈ మహాసభకు ప్రపంచంలోని 32 దేశాలనుండి ప్రతినిధులు హాజరయ్యారని, అంతేకాకుండా భారత దేశం నలుమూలల ఉన్న ప్రముఖులు కూడా విచ్చే శారన్నారు. కమ్మవారిపై నిన్నటి వరకు ఏపీలోనూ.. సంవత్సరం క్రితం వరకు తెలంగాణలో కూడా దాడులు, విమర్శలు చేశారన్నారు. నిష్కారణంగా కమ్మవారిపై విమర్శలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో కమ్మవారు సమాజానికి ఎలాంటి తోడ్పాటును అందించింది అందిస్తుంది తెలియ జేయడం ద్వారా కమ్మ సమాజంపై గౌరవం భావం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ



నేపథ్యంలోనే కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ని మరింతగా విస్తరించనున్నట్టు తెలిపారు. తరతరాలుగా సమాజానికి కమ్మవారు చేసిన సేవలను, దీర్ఘకాల ప్రాజెక్టులు, చేసిన త్యాగాలు ప్రతిదీ తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. గుంటూరు జిల్లాలో కూడా కే జి ఎఫ్ సభ్యత్వం పెంచేందుకు త్వరలోనే జెట్టి శివరామకృష్ణ ప్రసాద్ ద్వారా నిర్వహించే కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# తిరుమల.. వ్యాపారమయిపోయింది!

- తిరుమల ఘటనకు సర్వ దర్శనం రద్దు చేయడమే కారణం
- నెలకొకసారి డేట్ టు డేట్ దర్శన నిబంధన ఎందుకు?
- మూడు నెలల ముందే దర్శన సమయం షెడ్యూల్ ఎలా నిర్ణయిస్తారు.?
- భక్త జనులకు జవాబుదారీతనం లేకుండా పోయింది

తిరుమల గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నా. వ్యాపారమే అయిపోయింది వాస్తవమే. దేవుని పేరిట భక్త జనులకు జవాబుదారీతనం లేకుండా పోయింది. తిరుమల ఘటనకు సర్వ దర్శనం రద్దు చేయడమే కారణం. అందరం ఏమేమో ఆలోచిస్తున్నాము. ఫ్రీ టికెట్ ఉంటేనే దర్శనం అన్నారు. కాలినడక, గోవింద మాల భక్తులకు సైతం టికెట్ ద్వారా దర్శనం అంటూ సర్వ దర్శనం రద్దు చేశారు. టిక్కెట్లు లభించక పోతే కాలినడక ద్వారా, లేదా నేరుగా సర్వదర్శనం కోసం కంపార్ట్మెంట్లో కూర్చొని దర్శనానికి ఎదురు చూస్తుంటారు.

ఎప్పుడైతే సర్వదర్శనం రద్దు చేశారో అపుడే క్రౌడ్ క్రియేట్ అయింది. తొట్ట తొలిసారి గా వైకుంఠ ఏకాదశికి, అనాదిగా వస్తున్న ఆచారం సర్వ దర్శనం రద్దు చేయడంతో ఈ ఉప ద్రవం ఏర్పడింది. తిరుమల చరిత్రలో సర్వ దర్శనం రద్దు కావడం హేతువేమో? అందరం ఆలోచించండి. పండితులు శాస్త్రులు ఆలోచించాలి. సర్వ దర్శనం రెండు గంటల్లో శ్రీవారి దర్శనం చేయిస్తామని బజాయించిన టీటీడీ, సర్వదర్శనం రద్దు చేయడమే తప్పిదం.

ముఖ్యంగా 300 రూ దర్శనం టిక్కెట్లు అమ్ముకునేటపుడు నెలకొకసారి డేట్ టు డేట్ దర్శన నిబంధన ఎందుకు? టికెట్ కొనేవాడితోనే కదా ఆదాయం. పోనీ నెలకొకసారి కానీ డేట్ టు డేట్ తొలగించాలి. నెల మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి. నెల మారితే చాలు కదా? ఆన్లైన్ ద్వారా మూడు నెలలముందే దర్శన టిక్కెట్లు అమ్ముతున్నారు. మూడు



నెలల ముందే దర్శన సమయం షెడ్యూల్ ఎలా నిర్ణయిస్తారు.?

జనం లేనప్పుడు నేరుగా దర్శనాలు చేయిస్తున్నారుగా! గతంలో జిల్లా కేంద్ర పోస్టాఫీసు , టీటీడీ కల్యాణ మండపంలో 50,100,300 దర్శన టిక్కెట్లు, వసతి నెలకొకసారి ఆన్లైన్ ద్వారా అందించేవారు. సాంకేతిక పరిజ్ఞానం, చదువుకోని వారు,పెద్దలు, మహిళలు వెళ్లి కావలసిన తేదీలలో తీసుకొనేవారు. కొండపై ATC క్యు లైన్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు 300 రూ టికెట్ టికెట్ల అఫ్ లైన్ ద్వారా టికెట్ల అందించేవారు. ఈ విధానం పునరుద్ధరించాలి.

ముఖ్యంగా సర్వదర్శనం క్రమబద్ధీకరణకు వీలుంటుంది. భక్తులు ఎవరి సోర్సెస్లో వారు దర్శనం చేసుకొనేవారు. పెద్దలు వీటిని పునరుద్ధరించే ప్రయత్నం చేయాలి. నిజంగా సామాన్య భక్తులకు శ్రీవారి శీఘ్ర దర్శనం కల్పించాలని చిత్త శుద్ధి ఉంటే, టీటీడీ ఆదాయానికి ఆదాయం భక్తులకు దర్శనం కల్పించాలంటే..పైన పేర్కొన్న గత విధానాలు పునరుద్ధరించాలని భక్త జన వినతి. అందరూ ఆలోచించండి. పరిశీలించండి. మీ మీ పరిధిలో టీటీడీ కి తెలపండి.

- జీకే



## కౌశిక్ రెడ్డి మాట్లాడిన
# దాంట్లో తప్పేం ఉంది?

- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చింతం సదానందం

**హైదరాబాద్:** కరీంనగర్లో నిన్న ముగ్గురు మంత్రుల సాక్షిగా జరిగిన అరాచకాన్ని ఖండిస్తున్నాం. ఆరు గ్యారంటీలపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు ప్రభుత్వాన్ని ఆహా ఓహో అని మాట్లా డారు. సంజయ్ కుమార్ ఏ పార్టీ నుంచి మాట్లాడు తున్నారని కౌశిక్ రెడ్డి అడిగాడు.

కౌశిక్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేం ఉంది.

ముగ్గురు మంత్రులకు అసహనం ఎందుకు? ఇద్దరు ఎమ్మెల్యేలు నిలదీస్తేనే అసహనం వ్యక్తం చేస్తున్న వాళ్లు ప్రజలకు ఏం జవాబు చెప్తారు.. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీని తలపిస్తోంది. కౌశిక్ రెడ్డిపై నాలుగు కేసులు పెట్టారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరేకపూడి గాంధీపై కేసు పెట్టారా? భువనగిరి మా పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కేసు ఎందుకు పెట్టలేదు. సంజయ్ సిగ్గు లేకుండా ఇంకా స్పీకర్ను కలిశాడు. దమ్ముంటే... సంజయ్ రాజీ నామా చేయాలి. సంక్రాంతి బిచ్చ గాళ్ళ లాగా సంజయ్ మాట్లాడుతున్నాడు

కౌశిక్ రెడ్డి బానిస లాగా బతకాలి అనుకోవటం లేదు. అందుకే కౌశిక్ రెడ్డిపై ద్వేషం పెంచుకున్నారు. మా మౌనం చేతకాని తనం అనుకోవద్దు. దమ్ముంటే రాజీనామా చేయాలి సంజయ్.రాజీనామా చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ తో గెలవాలి. సంజయ్ నీకు ఎందుకు భయం. దళిత బంధు పెట్టి 10 లక్షలు ఇచ్చాడు మా నాయకుడు కేసీఆర్ దమ్ముంటే అది అమలు చేయండి.చేతగాని పాలన ఎందుకు చేస్తున్నారు. ప్రశ్నిస్తే పాపం అన్నట్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

## బీసీ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు
# నడిపించవద్దు

- బీసీ మేధావులు బలమైన ఉద్యమాన్ని చేపట్టాలి
- రాబోయేది బీసీ రాజ్యమే
- రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్:** బీసీ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు నడిపించవద్దని.. బీసీ మేధావులే దీనిని ముందుకు నడిపించాలి. రాబోయేది బీసీ రాజ్యమేనని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ లెక్చరర్లు, బీసీ మేధావులు బలమైన ఉద్యమాన్ని చేపట్టాలన్నారు.

దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్నారు. ప్రస్తుతం గల్లీ



నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం నడుస్తోందని తెలిపారు. బీసీ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు నడిపించవద్దని... బీసీ మేధావులే దీనిని ముందుకు నడిపించాలన్నారు. బీసీ మేధావులు మరింత బలమైన ఉద్యమంగా మార్చాలన్నారు.

కాచిగూడలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# రాజధానిపై 'వక్ఫ్' బాంబు

- హైదరాబాద్లో బడుగులపై కాంగ్రెస్ సర్కారు మరో పిడుగు
- కాంగ్రెస్కు ఓటేస్తే అట్లుంటది మల్ల.. అర్థమవుతుందా?
- మీ ఇల్లు, జాగా మీదేనా ఒకేసారి చెక్ చేసుకోండి
- ఈస్ట్ సిటీపై వక్ఫ్బాంబ్
- చక్రబంధంలోకి 20 వేల ఇండ్లు
- 100 కాలనీలకు ముప్పు
- వేలాది ఎకరాలు వక్ఫ్బోర్డ్ భూములుగా గుర్తింపు
- మూడు నెలల క్రితమే రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తూ ఉత్తర్వులు
- మౌలాలి, అన్నోజిగూడ, రాంపల్లి, మేడిపల్లి, పలు కాలనీలు
- పర్మిషన్లు, పన్నులు కట్టిన ఇండ్లూ నిషేధిత జాబితాలోకి!
- హైడ్రాతో తేరుకోకముందే సర్కార్ మరో పిడుగు
- తూర్పు హైదరాబాద్ రియల్ఎస్టేట్కు చావుదెబ్బ

( శ్యాంసుందర్ వరయోగి)


ఓల్డ్ సఫిల్గూడలోని ద్వారకామయి కాలనీలో 15ఏండ్ల క్రితం ఓ వ్యక్తి 90 గజాల జాగ కొనుగోలు చేశాడు. అక్కడ ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నాడు. ఇటీవల ఇంటిపై రుణం తీసుకునేందుకు బ్యాంకుకు వెళ్లగా, మార్టిగేజ్ కాదని అధికారులు తేల్చిచెప్పారు. ఎందుకని ఆరా తీస్తే ఆ భూమి వక్ఫ్బోర్డుకు చెందినదని, ఆ భూమి కొనుగోలు, అమ్మకం, రుణం తీసుకోవడంపై నిషేధం ఉందని స్పష్టంచేశారు. అసలు ఆ భూమిపై యాజమాన్య హక్కే లేదని తెలిసింది మౌలాలీలోని భరత్నగర్కాలనీలో నివాసముంటున్న ఓ

వ్యక్తి చాలా ఏండ్ల క్రితం 150 గజాల జాగను కొనుగోలు చేశాడు. అక్కడే ఇంటిని నిర్మించుకున్నాడు.

ఇటీవల కూతురు పెండ్లికి అవసరమై ఇంటిని అమ్ముకునేందుకు ప్రయత్నించాడు. కానీ అమ్ముకోవడం కుదరదని, ఆ ఇల్లు నిషేధిత సర్వే నంబర్ల జాబితాలో ఉందని రిజిస్ట్రేషన్శాఖ అధికారులు తేల్చిచెప్పారు. ఆశలు ఆవిరి కావడంతో అతడు షాక్కు గురై మంచానపడ్డాడు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి, అన్నోజిగూడ, రాంపల్లి, మౌలాలిలోని 20 వేలకు పైగా ఇండ్లు, స్థలాలది ఇదే పరిస్థితి. వీటికి సంబంధించి వక్ఫ్బోర్డు సర్క్యులర్ జారీ చేయగా రిజిస్ట్రేషన్లశాఖ నిషేధిత జాబితాలో పెట్టింది. మూడు నెలలుగా వందలాది సర్వే నంబర్ల పరిధిలోని కుటుంబాలు దిక్కుతోచనిస్థితిలో పడిపోయాయి.

### నగరంలో బడుగులపై సర్కారు మరో పిడుగు

హైదరాబాద్లోని బడుగు జీవులపై కాంగ్రెస్ సర్కారు మరో పిడుగు వేసింది. 1989 గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వందకు పైగా కాలనీలను వక్ఫ్ బోర్డు తమ ఆస్తులుగా గుర్తించింది. ప్రజలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వివరణ






తీసుకోకుండా సర్క్యులర్ జారీ చేసింది. ఈ సర్క్యులర్ ఆధారంగా వాటి క్రయవిక్రయాలపై ప్రభుత్వం నిషేధం విధించింది.

దీంతో అవసరానికి అమ్ముకోలేక, అప్పులు తీసుకోలేక, అసలు ఆ ఆస్తులే తమవి కాదనే విషయం నమ్మలేక జనం ఆందోళన చెందుతున్నారు. 35 ఏళ్ల క్రితం నాటి గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా వక్ఫ్బోర్డు ఇప్పుడు సర్క్యులర్ ఇవ్వడం, వెంటనే రిజిస్ట్రేషన్లశాఖ నిషేధిత జాబితాలో చేర్చడంలో ఆంతర్యమేంటని నిలదీస్తున్నారు.

### కాంగ్రెస్ రూల్ - రియల్ ధమాల్

కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో పలు నిర్ణయాలతో హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని వ్యాపారవర్గాలు చెప్తున్నాయి. భాగ్యనగర స్థిరాస్తి రంగం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తూ పెట్టుబడుల ప్రవాహంలో వేగంగా దూసుకుపోతున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం శాపంగా మారిందని పలు కంపెనీల ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

ఫార్మా సిటీ, మెట్రోఎయిర్పోర్టు వంటి కీలక ప్రాజెక్టుల రద్దు, హైడ్రా, మూసీ కూల్చివేతలు రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం చూపాయని చాలా అధ్యయనాలు స్పష్టంచేశాయని గుర్తుచేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో భూములు, ఇండ్ల కొనుగోళ్లు, అమ్మకాలు సంక్షోభంలో చిక్కుకున్నాయని వాపోతున్నారు. ఈస్ట్ హైదరాబాద్ మరో హైటెక్ సిటీగా మారుతుందని నిపుణులు అంచనా వేశారని, కానీ ఆ ప్రాంతం కూడా నట్టేట మునిగే పరిస్థితి వచ్చిందని చెప్తున్నారు.

### పేదలకు ప్రత్యామ్నాయం చూపాలి

దశాబ్దాల కాలంగా వారసత్వంగా వచ్చిన జాగలను ఇప్పుడు వక్ఫ్ భూములనీ నిర్ధారించడం దారుణం. సామాన్యులు, పేదల ఆస్తులను పరిరక్షించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గా లు చూపాలి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు నిలిపి వేయడంతో ప్రజలు తీవ్రఆందోళన చెందుతున్నారు. ఈ విషయం సీఎం రేవంత్రెడ్డి దృష్టిలోనూ ఉంది. సరైన నిర్ణయం తీసుకుంటా రని ఆశిస్తున్నాం. సామాన్యుల ఆస్తులకు నష్టం లేకుండా ప్రభుత్వం భరోసా ఇవ్వాల్సిన అవసరముంది.



-మర్రి రాజశేఖర్రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే

### అనాలోచిత నిర్ణయం.. అగమ్యగోచరం

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఏడాదిగా రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నది. వంద గజాల జాగాను కూడా అమ్ము కోలేని దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు వక్ఫ్ భూముల పేరిట రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం మరో ఉదాహరణగా నిలుస్తున్నది. ఎప్పుడో కొనుక్కున్న ఆస్తులను ఇప్పుడు వక్ఫ్ భూములుగా నిర్ధారించడం వెనుక భారీ కుట్ర ఉంది. దశాబ్దాల క్రితమే నిర్మితమైన కాలనీలను వక్ఫ్ ఆస్తులుగా నిర్ధారించడం సరికాదు.

ప్రభుత్వం చొరవ తీసుకుని, సామాన్యుల ఆస్తులను రక్షించాల్సిన అవసముంది.

- నారగోని ప్రవీణ్, తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్

### నిషేధిత జాబితాలో 100కుపైగా కాలనీలు

బోడుప్పల్ సమీపంలోని మేడిపల్లి, అన్నోజిగూడ
ఈసీఐఎల్ సమీపంలోని రాంపల్లి, ఘట్కేసర్
మౌలాలీగుట్ట సమీపంలోని సఫిల్నగర్, హరిజన్బస్తీ,
సాదుల్లానగర్, ద్వారకమాయికాలనీ, సుధానగర్, భజనమందిర్,
న్యూవేంకటేశ్వర్నగర్, భరత్నగర్, విఘ్నేశ్వర్నగర్, గణేశ్నగర్,
మహాత్మా గాంధీనగర్, నెహ్రూనగర్, శ్రామికనగర్,
ఈస్ట్ప్రగతినగర్, ఎస్పీనగర్, ఆండాల్నగర్, చందాబాగ్,
వడ్డెరబస్తీ, ఓల్డ్మౌలాలి, బాగ్ ఏ హైదరీ, హనుమాన్నగర్,
ఆర్టీసీకాలనీ, కృష్ణానగర్, పీఎన్ఆర్కాలనీ, కేసీఆర్బస్తీ,
ఓల్డ్సఫిల్గూడ,
రాక్హిల్కాలనీ, శంకరయ్యకాలనీ, పీబీకాలనీ, జేకేకాలనీ,
సమతానగర్, ఈస్ట్ కాకతీయనగర్,గీతానగర్, న్యూవిద్యానగర్,
రాంబ్రహ్మనగర్, శ్రీకృష్ణనగర్, సీతారాంనగర్, బాల్రాంనగర్,
దేవీనగర్.

డిజిటల్ న్యూస్ పేపర్

మంగళవారం 14, జనవరి 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




డా. గొట్టిపాటి లక్ష్మీ | తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, దర్శి నియోజకవర్గం

/DrGottipatiLakshmi /gottipatilakshmiofficial /IamDrLakshmiG

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, జనవరి 2025 ||

## తెలుగు ప్రజలకు మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు



**రామచంద్రపురం, మహానాడు:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగుజాతి ప్రజలందరికీ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ మహా సంక్రాంతి పర్వదినాన ప్రజలందరి మనోవాంఛలు నెరవేరాలని, వారి కుటుంబాల్లో భోగ భాగ్యాలు, సిరి సంపదలు, ఎల్లలు లేని ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ శుభవేళ రాష్ట్ర ప్రజలందరు, రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలుతో నిండి పోవాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానన్నారు.



## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

**హైదరాబాద్:** హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన ఓ న్యూస్ ఛానల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం కౌశిక్ రెడ్డిపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కరీంనగర్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.



తిరుపతి తొక్కిసలాట బాధిత కుటుంబాలకు పరిహారాన్ని వారి ఇళ్లకు వెళ్లి చెక్కులను మడకశిర శాసన సభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్ రాజు, ఇతర సభ్యులు సోమవారం పంపిణీ చేశారు.

## జీవితాలలోకి భోగ భాగ్యాలని తీసుకురావాలి

● దగ్గుబాటి పురందేశ్వరి




**అమరావతి, మహానాడు:** భోగి పండుగ అందరి జీవితాలలోకి భోగ భాగ్యాలని తీసుకురావాలని బీజేపీ ఎంపీ, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. సంక్రాంతి పండుగ రోజున రంగుల ముగ్గుల్లాగా జీవితాలలో సంతోష హరివిల్లులు వెల్లువిరియాలని, కనుమ పండుగ మనం కనేటువంటి కలలని సాకారం చేసుకోవాలన్నారు. మనకి ప్రకృతికి ఉన్న అవినాభవ సంబంధం సంక్రాంతి గుర్తుచ్చేస్తుందని, సర్వేజనా సుఖినో భవంతు అంటూ భగవంతుణ్ణి కోరుకుంటూ తెలుగు ప్రజలందరికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.



సంక్రాంతి సంబరాలలో భాగంగా కొండాపురం మండలం ఇసుక దామెర్ల పంచాయతీ పొట్టిపల్లి గ్రామంలో ఉదయగిరి శాసన సభ్యుడు కాకర్ల సురేష్ గ్రామస్తులకు సంక్రాంతి కానుక అందజేశారు. ముందుగా పొట్టిపల్లి గ్రామంలోని శ్రీ రాములవారి దేవాలయములో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే మాధవి భోగి మంటలను వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే సిరులు తెచ్చే పండుగ అని తెలిపారు.




ఇంజనీరింగ్ విద్యార్థులు అశ్విని భాయి, కార్తీక్‌లకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. వీటిని సామినేని ఫౌండేషన్ విరాళంగా అందజేసింది.

# సంప్రదాయం - శాస్త్రీయం





చిన్నప్పుడు అమ్మమలు, బామ్మలు ఉదయం లేవగానే ఆవుపేడ కలిపిన నీటితో కళ్ళాపి చల్లేవారు. పండుగలు, పూజలకు ముందు ఇంటిని ఆవుపేడతో అలికేవారు. కొందరైతే గోడలను కూడా గోమయంతో అలికేవారు. అసలు అలా ఆవుపేడను ఉపయోగించడం వెనుకున్న కారణం ఏమిటి? ఆవు పేడ నీటినే చల్లడం ఎందుకు ?

కళ్ళాపి చల్లడం వలన గాలికి దుమ్ము లేచి, ఇంట్లోకి రాకుండ ఉంటుందని సాధారణంగా చెప్తారు. కానీ దానిలో వైజ్ఞానిక అంశాలున్నాయి.

“దేశవాళీ/నాటు ఆవుపేడ” (భారతీయ గోవు పేడ ని మాత్రమే) కలిపిన నీటినే కళ్ళాపిగా చల్లుతారు. నిజానికి భారతీయ గోవుకు (ఆవుకు) చాలా విశిష్టత ఉంది. ప్రపంచంలో ఉన్న అన్ని గోజాతులలోకి భారతీయ గోవుకున్న గొప్ప శక్తి మరే ఇతర గోవులకు లేదు. ఆవుపేడ క్రిమిసంహారిణి. క్రిములను దరిచేరనీయదు, హాని కలిగించే కీటకాలను దూరంగా పంపేస్తుంది.

అంతేకాదు దేశీ ఆవుల మూత్రంలో, పేడలో ఎన్నో ఉపయోగకరమైన మిత్రక్రిములున్నాయి, కేవలం వాటి ద్వారా మాత్రమే మనం భూమిని సారవంతం చేయవచ్చు. 1 గ్రాము దేశీ ఆవు పేడలో 300 కోట్ల మిత్ర క్రిములున్నాయని శ్రీ సుభాష్ పాలేకర్ గారు రుజువు చేశారు. జెర్సీ ఆవుకు , దేశీ ఆవుకు ఎన్నో తేడాలున్నాయని కూడా ఈయన రుజువు చేసారు. దేశీ ఆవు పేడలో, మూత్రంలో ఉన్నన్ని మిత్రక్రిములు జెర్సీ ఆవుతో సహా మరే ఇతర జంతువు మల మూత్రాలలో కూడా లేవని అయన రుజువు చేశారు.

పైగా వాటి మల మూత్రాలలో మానవునికి కీడు చేసే భారీ లోహాల మిగులు , హాని కారక క్రిముల శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. జెర్సీఆవు 1 గ్రాము పేడలో 70 లక్షల హానికారక సూక్ష్మక్రిములు ఉన్నాయి. మిత్రక్రిములంటే భూమికి, మనిషికి, ప్రకృతికి మేలు చేకూర్చేవి. మనిషి శరీరంలో కూడా కొన్ని మిత్రక్రిములుంటాయి.

పేగులు ఉంటూ, జీర్ణవ్యవస్థలో ప్రధానపాత్ర పోషిస్తాయి. యాంటి-బయాటిక్స్ అధికంగా సేవించడం వలన ఇవి నశించి, ఉదర, పేగు సంబంధిత రోగాలు వస్తాయి. అట్లాగే దేశీ ఆవుపేడలో ఉండే మిత్రజీవాలు కూడా అందరికి మేలు చేస్తాయి. జీవరాశి నుంచి వెలువడిన మలం అత్యంత రోగకారమైందిగా ఉంటుంది. కానీ దేశీ ఆవు పేడ మాత్రం అందుకు పూర్తి భిన్నం. అది ఆరోగ్యానికి హేతువు.

ఈ కాలంలో మనం రేడియేషన్ లో బ్రతుకుతున్నాం. అది మన మీద అనేక దుష్ప్రభావలను చూపిస్తోంది. ఆవుపేడ రేడియేషన్‌ను పూర్తిగా నిరోధిస్తుంది. ఆవుపేడతో అలికిన ప్రాంతం రేడియోధార్మికశక్తిని నిరోధిస్తుందని రష్యన్ల పరిశోధనలో తేలింది.




ఇంటిపై భాగంలో ఆవుపేడ అలికితే ,ఇంటి లోపలికి రేడియోధార్మికత ప్రవేశించదు. అందుకే ఇప్పటికి భారత్ మరియు రష్యా అణుశక్తి కేంద్రాల్లో రెడియేషన్ ప్రభావాన్ని నిరోధించడానికి, ఎదురుకోవడానికి ఆవుపేడను ఉపయోగిస్తారని ఒక జంతుప్రేమికుల సంస్థ వెళ్ళడించింది. అంతటి శక్తి ఆవుపేడకు ఉంది. ఆవుపేడ యాంటి-సెప్టిక్ లక్షణాలు కలిగి ఉంటుంది. పవిత్ర ప్రదేశాల్లో, వంటగదిలో, ఇల్లంతా ఆవుపేడను అలికేది ఈ కారణం చేతనే. అందువల్ల ఇంట్లో వాళ్ళకి రోగాలు రావు.

ఈ నాటికి కొన్ని తెగలవారు బాలింతలకు జ్వరం వచ్చినప్పుడు చికిత్సకు ఆవుపేడనే వాడతారు. ఆవు పేడను నీటిలో కలిపి చల్లడం వలన ఇంటిలోనికి ఈగలు, దోమలు రావు. ఇన్ని విశిష్టతలు ఉన్నాయి కనుకే ఆవుపేడతో కళ్ళాపి చల్లుతారు, ఇల్లు అలుకుతారు హిందువులు. ఇల్లు శుభ్రం చేయడానికి వాడే ఫినాయిల్, ఇతర వస్తువులు మొదలైనవి శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కలిగిస్తాయి.

పాదాలు పగుళ్ళకు కూడా ఇవే ఒక కారణం. కానీ దానికి భిన్నంగా ఆవుపేడ వాసన శ్వాశకోశ సంబంధిత వ్యాధులను నిరోధిస్తుంది. ఒక్క పేడలోనే ఇన్ని విశిష్టతలుంటే ఇక ఆవుపాలలో ఎన్ని విశేషాలు ఉంటాయి. అందుకే భారతీయులు ఆవును అమ్మగా, గోమాతగా పూజిస్తారు.

భారతీయ గోవు యొక్క పేడకు ఇన్ని లక్షణములున్నాయి కాబట్టే లక్ష్మీదేవిని నువ్వు ఎక్కడుంటావు అని విష్ణుమూర్తి అడిగితే గోమయంలో ఉంటాను స్వామి అన్నది . ఇదండి మనం కళ్ళాపి చల్లడం వెనుక ఉన్న కారణం.

**- కొల్లి మధు**



చంద్రగిరి ఎస్వీ సినిమాస్‌లో కుటుంబ సభ్యులతో కలసి డాకు మహారాజ్ సినిమాను తిలకించిన మంత్రి నారా లోకేష్





### పై చదువులు, ఉద్యోగాల వేట, రిజర్వేషన్లతో

## వ్యాపారాల్లో వెనకబడుతున్న హిందువులు

గత 10 -15 సంవత్సరాల నుంచి మన చుట్టూ సమాజంలో జరుగుతున్న పరిణామాలు గమనిస్తే... హిందువులు, వారి తర్వాతి తరాల పిల్లలు గుడ్డిగా చదువులు, ప్రయివేటు ఉద్యోగాల వెంట పరుగులు పెడుతూ వారి వ్యవసాయం, సంప్రదాయ వృత్తులు, కుటుంబ వ్యాపారాలు వదిలేసి పూర్తిగా ఉద్యోగాలకు అంకితమవుతున్నారు. కొంతమంది అన్ని అమ్మేసి విదేశాలకు వెళ్లి స్థిరపడుతున్నారు.

దీనివల్ల చాలా గ్రామాలు ఖాళీ అయిపోతున్నాయి. పిల్లలు ఒకరు లేక ఇద్దరు ఆ తర్వాత ఒకరు లేక అసలే వద్దు అన్న ప్రభుత్వ విధానాన్ని కేవలం హిందువులకు మాత్రమే పరిమితం చేసి... ఈ హైందవ భూమిలో హిందూ ఓటు బ్యాంకు విపరీతంగా తగ్గించారు. దానికి తోడు హిందూ ఆడపిల్లలను లవ్ జిహాద్ ద్వారా మతమార్పిడి చేసి, హిందూ అబ్బాయిలకు పెళ్లి కాకుండా చేస్తున్నారు.

చీమలు పెట్టిన పుట్టలు...పాములకు నెలవైనట్లు అన్న సామెత చందాన...ముఖ్యంగా ఒక మతంవాళ్లు మైనారిటీ అన్న సాకుతో.. లెక్కలేనన్ని పెళ్లిళ్లు, అంతులేని సంతానంతో వారి సంఖ్యాబలంతో పాటు ఓటు బ్యాంకు పెంచుకుంటున్నారు.

హిందువులు ఖాళీ చేసిన / చేస్తున్న ఇళ్ళు, పొలాలు, ఆస్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలు అన్ని వారి సంఖ్యాబలంతో ఆక్రమించుకుంటున్నారు. ఇక్కడ లెక్కలేకుండా పెరుగుతున్న వారి సంతతే కాకుండా, ఇతరదేశాలనుంచి అక్రమంగా మన భారతదేశంలో చొరబడిన వారికి అక్రమ ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు సమకూర్చే కొన్ని దేశద్రోహ రాజకీయ పార్టీల వలన ఆ మతం వారి సంఖ్య దేశమంతా విపరీతంగా పెరుగుతోంది.

గత 10 -15 సంవత్సరాల నుంచి ముఖ్యంగా వీళ్లంతా అసంఘటిత రంగాలైన రోజువారీ పనులు, వ్యాపారాల్లో విస్తరిస్తూ హిందువులకు వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు తగ్గిస్తున్నారు.

వారం వారం జరిగే కూరగాయల సంత దగ్గర నుంచి మొదలు పెట్టి ఆటోల్లో - తోపుడుబళ్లలో చిరువ్యాపారాలు, రోడ్డు పక్క వ్యాపారాలు, పళ్ళ షాపులు, జ్యూసు షాపులు, రైతులుగా, కోళ్ళు - గొర్రెలు ఇతర జంతువుల పెంపకం మరియు వాటి గుడ్లు, మాంసం విక్రయం, బిర్యాని / షావర్మా / మండీలు / నాన్ వెజ్ మరియు (నకిలీ హిందూ పేర్లతో) వెజ్ హోటల్ ఓనర్లుగా, పాలు, పనీర్ మరియు రకరకాల తినుబండారాలు చేసి హోటళ్లు, షాపులకు ఇచ్చేవాళ్లుగా, అల్లం వెల్లుల్లి పేస్టూ తయారు చేసి అమ్మేవాళ్ళుగా, ఎలక్ట్రీషియన్లు, టీవీ మెకానిక్, ఫ్రిడ్జ మెకానిక్, ఏసీ మెకానిక్, వాషింగ్ మెషిన్ మెకానిక్, ఇంటర్నెట్ బ్రాడ్ బ్యాండ్ టెక్నిషిన్, ప్లంబర్లు, టైల్స్ / ఫ్లోరింగ్ చేసేవాళ్లు, వెల్డింగ్ షాపులు, కళ్ళజోళ్ళషాపులు, ఇళ్ళు కట్టే కాంట్రాక్టర్లు గా, కార్పెంటర్లు, లప్పం వర్కులు, పెయింటర్లు, హార్డ్ వేరు, ప్లంబింగ్ సామాన్లు అమ్మే దుకాణాలు, అద్దాలు / గ్లాస్ డిజైన్ వర్కర్లుగా, ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లుగా, మెకానిక్ లుగా, కార్ రిపేర్లు, సెకండ్ హ్యాండ్ కార్ల దుకాణాలు, బస్సు ఓనర్లు, డ్రైవర్లు, కార్ డెకార్స్ షాపులు, కార్ సీట్లు / కవర్ల తయారీ, బట్టల షాపులు, హోల్ సేల్ వ్యాపారాలు, మాల్స్ లో సేల్స్ మెన్లు / సేల్స్ గాళ్స్ గా, కంప్యూటర్ షాపులు, మొబైల్ అమ్మకాలు - రిపేర్లు, పాత సామాన్లు కొనేవాళ్లు, టైలర్లు, చీరలు ఎంబ్రాయిడరీ చేసేవాళ్ళు, గాజులు అమ్మేవాళ్ళు, నగలు రిపేర్ చేసే వాళ్ళు, నగల దుకాణాలు, బ్యూటీ పార్లర్లు, కొరియర్, స్విగీ, జొమాటో మరియు ఏ ఆన్లైన్ సర్వీస్ బుక్ చేసినా వాళ్ళే, జిరాక్స్ షాపులు, కంప్యూటర్ ప్రింటింగ్ షాపులు, నంబర్ ప్లేటులు / రేడియం స్టిక్కరింగ్ షాపులు, కొబ్బరి బొండాలు అరటి పళ్ళు అమ్మే షాపులు, హోల్ సేల్ ట్రేడర్లుగా, ప్రతీ షాపుకీ ధూపం / తాయెత్తులు వేసే వాళ్ళు, గుడిదగ్గర పూలు, పూజ సామాను అమ్మేవాళ్లు, చివరికి గుడి దగ్గర ముష్టివాళ్లుగా కూడా ... ఇలా ఎక్కడ చూసినా ప్రతీ చోటా వాళ్ళే వ్యాపారులుగా, వర్కర్లుగా ఉంటున్నారు.

ఇవి చాలవు అన్నట్లు రిజర్వేషన్ వాడుకుని పెట్రోలు బంకులు, గ్యాస్ ఏజెన్సీలు ఓనర్లుగా ఆఖరికి షాపింగ్ మాల్స్ లో, సినిమా థియేటర్లలో, శిల్పారామాల్లో, ఎగ్జిబిషన్లలో, రైతుబజార్లలో కూడా ఎక్కువగా వారి షాపులే ఉంటున్నాయి.

ఇలా వాళ్ళు ఒక పెద్ద ఫైనాన్షియల్ ఇకో సిస్టం తయారు చేసుకుని వారి వ్యాపారాలకు కావాల్సిన ముడిసరుకులు, సామాన్లు వారి మతం వారి షాపుల్లో కొనుగోలు చేస్తూ వాళ్ళ వ్యాపారాలు, ఆర్థిక స్థితిగతులు మెరుగుపరుచుకుంటుంన్నారు. హిందువులు కేవలం ఉద్యోగులుగా, వారికి కస్టమర్లుగా మిగిలి తమ సంపాదనతో వాళ్ళ వ్యాపారాలు పెంచుతున్నారు.

వాళ్లలో చదువుకున్నవాళ్ళు కూడా హిందువులకు ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా రిజర్వేషన్ మరియు జనరల్ కేటగిరీల్లో కూడా వాళ్ళే ఉంటున్నారు. కనీసం ఇప్పటికైనా హిందువులు కళ్ళు తెరుచుకుని ప్రయివేటు / సాఫ్ట్ వేర్ ఉద్యోగాల వెనకపడటం మాని తిరిగి ప్రభుత్వ ఉద్యోగాలు, వ్యాపారాల్లో వారి ప్రాబల్యం పెంచుకోవాలి.

**-ఫణీంద్ర గొల్లపల్లి**



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

**చేవూరు, మహానాడు:** నెల్లూరుజిల్లా గుడ్లూరు మండలం, చేవూరు జాతీయ రహదారిపై సోమవారం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చెన్నై నుంచి కరీంనగర్ వెళుతున్న కారు చేవూరు రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. ద్విచక్ర వాహనంపై రావూరుకి చెందిన సరస్వతి, వెంకటేశ్వర్లు (54) వెళ్తున్నారు. వెంకటేశ్వర్లు, కారులో ఉన్న అధ్విక రాజ్(4)అనే పాప మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరంతా కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గుడ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## విశ్రాంత ఎస్పీ మాణిక్యాలరావు మృతి

**గుంటూరు, మహానాడు:** విశ్రాంత ఎస్పీ ఉద్దంటి మాణిక్యాల రావు (75) స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన 1970లో అనంతపురం పోలీసు శిక్షణ సంస్థలో ఎస్ఐగా శిక్షణ పూర్తి చేశారు. తాడికొండ, పట్టాభిపురం, లాలపేటలో, సి ఐ గా తెనాలి, లాలపేట, నెల్లూరు ఏ సి బి, కాకినాడ సివిల్ సప్లయస్‌లో, గుంటూరు ఎస్ బి లో పని చేశారు. డి ఎస్ పి గా ఖాజీపేట, పాలకొండ, గుంటూరు ఇంటిలెజెన్స్‌లో పని చేశారు. కరీంనగర్‌లో ఏఎస్పి, ఎస్ పిగా పని చేస్తూ 2007లో ఉద్యోగ విరమణ చేశారు.



మాణిక్యాల రావు విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేశారని ఆయన మృతికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాల కొండయ్య, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఆర్ నాయుడు, విశ్రాంత డీజీపీ రాజీవ్ త్రివేది, యంవి కృష్ణా రావు, జి.నారాయణ స్వామి తదితరులు సంతాపం తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



అత్తలూరు గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు గత ప్రభుత్వం పాలనలో మూతపడిన ఆర్‌సీఎం పాఠశాలను పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ సోమవారం పరిశీలించారు. పాఠశాలను తిరిగి మళ్ళీ తెరిపించేందుకు అవసరమైన కార్యాచరణ చేపడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 14, జనవరి 2025

# ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

● ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

**దీపాల దీన్నేపాలెం, మహానాడు:** సత్తెనపల్లి రూరల్ మండలం, దీపాల దీన్నేపాలెంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, దివంగత డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆదివారం తెలుగుదేశం(టీడీపీ) పార్లమెంట్ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని ఎన్టీఆర్ ఆ రోజుల్లోనే చెప్పారు... ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతో ఉంది. అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయంలోనూ



ఎన్నో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని ఎంపీ, ఎమ్మెల్యేలు కొనియాడారు.



తెలుగు ప్రజలందరికీ మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో సంక్రాంతి సంబరాలలో భాగంగా విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని)తో పాటు, ఎమ్మెల్యే సతీ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో సోమవారం పాల్గొన్నారు..



# మహిళలకు 'సంక్రాంతి' పోటీలు

- డాక్టర్ లక్ష్మి బహుమతుల ప్రదానం

**దర్శి, మహానాడు:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్, తాడులాగు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల విజేతలకు, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆకర్షణీయమైన బహుమతులు లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో కలిసి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సీఐ రామారావు, మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, తదితరులు ఉన్నారు.





పక్షుల పండుగ ఫ్లెమింగో ఫెస్టివల్ -2025 ఈ నెల18,19 మరియు 20 తేదీలలో మూడు రోజులపాటు వైభవంగా తిరుపతి జిల్లాలోని ద 5 ప్రాంతాలలో నేలపట్టు, అటకానితిప్ప, సూళ్లూరుపేట, బీవీపాలెం, శ్రీ సిటీ నందు నిర్వహించనున్న నేపథ్యంలో గౌ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని నేటి సోమవారం రాత్రి నారావారిపల్లి నందు వారి స్వగృహంలో కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా టూరిజం కౌన్సిల్ తిరుపతి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, సూళ్లూరుపేట ఎంఎల్ఏ నెలవల విజయశ్రీ కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, ఎంఎల్ఏ చంద్రగిరి పులివర్తి నాని కూడా ఉన్నారు.




వేమూరు మండలం వేమూరులో ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువులు, పిల్లలకి భోగి పళ్ళు, పలు వినోద కార్యక్రమాలతో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్, జనసేన నియోజకవర్గ కన్వీనర్ ఉసా రాజేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న గోదా - రంగనాధుల కల్యాణ వేడుకకు సతీసమేతంగా హాజరై అధ్యంతం కల్యాణ వేడుకను జరిపించిన మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..



వినుకొండ పట్టణంలోని శ్రీ కాశీ నాయన అన్నదాన సత్రం, శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి ఆలయం వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మనువడి "అన్నప్రాసన" కార్యక్రమం సందర్భంగా ఆదివారం అన్న సమారాధన జరిగింది. కార్యక్రమంలో వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రియాద్ పర్యటకు బయలుదేరిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, మహానాడు:** సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో రేపటి నుంచి మూడు రోజులపాటు జరగనున్న 'ఫ్యూచర్ మినరల్స్ ఫోరమ్ మినిస్టీరియల్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్' లో పాల్గొనేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేడు రియాద్ బయలుదేరి వెళ్ళారు. 'టువర్డ్స్ గ్రాండ్ అగ్రిమెంట్' థీమ్ తో ఈ సమావేశాలు జరగనున్నాయి.

ఖనిజ వనరుల అభివృద్ధి అంశంపై ఈ సందర్భంగా విస్తృతమైన చర్చ ఉంటుంది. అనంతరం వివిధ దేశాల గనుల శాఖ మంత్రులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొంటారు. ఈ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రులు, కంపెనీల సీఈవోలు ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించనున్నారు. ఖనిజ సంపదపై ఫలప్రదమైన చర్చ జరగడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖనిజ సంపద సద్వినియోగం అవ్వాలన్న లక్ష్యంతో సౌదీ అరేబియా ప్రభుత్వం రియాద్ వేదికగా మూడేళ్లుగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని గొర్రెల కాపరి మృతి

**వినుకొండ, మహానాడు:** పల్నాడు జిల్లా, వినుకొండ మండలం కొత్తపాలెం గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ఢీకొని గొర్రెల కాపరి కుర్రా తిరుపతయ్య మృతి చెందారు. ఈ ప్రమాదంలో సుమారు 30 గొర్రెలు మరణించాయి. మరో పది గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతయ్యను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు





# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి బాబు సంక్రాంతి శుభాకాంక్షలు

**మంగళగిరి, మహానాడు:** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి ఫోన్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు నారావారిపల్లె పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గవర్నర్‌కు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.మర్రి చెన్నారెడ్డి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులఅర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**తిరుమలలోని ఓ లడ్డూ కౌంటర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. 47వ కౌంటర్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో, భక్తులు భయంతో కౌంటర్ నుంచి బయటకు పరుగెత్తారు. వెంటనే స్పందించిన సిబ్బంది మంటలను ఆర్పివేశారు. సిబ్బంది అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు.**



# దొంగైనా.. దైవమైనా నిద్రలోనే వస్తారు

'దొంగ' అయినా దైవం అయినా నిద్ర పోయినప్పుడే వస్తారు. మనషులు నిద్రపోయినప్పుడు ఇంట్లోకి దొంగ జొరపడినట్లే. మనసు నిద్రపోయిన (అణిగి పోయిన) తర్వాత హృదయం నుండి దైవం వెలుపలికి వస్తాడు. మనం ప్రార్థన చేస్తే ఆ దైవమే మన మనసుని నిద్రపుచ్చి మరీ దర్శనమిస్తాడు.

'కృష్ణతత్వం' అంతా అలా భక్తుల మనసు దోచుకోవడమే. కనుకనే ఆయనను 'దొంగ' (మానస చోరుడు) అన్నారు. శ్రీ రమణ భగవాన్ కూడా తన మనసు దోచిన అరుణాచలేశ్వరుడ్ని అలానే కీర్తించారు. మనసు నిద్రపోవటం అంటే ఆలోచనలు లేని స్థితి. అది రోజూ మనకి గాఢనిద్రలో జరుగుతూనే ఉంది. అయితే మనకి దాన్ని గుర్తించేంత సామర్థ్యం ఉండటం లేదు. మనలో ఆ దైవం నిరంతరాయంగా చైతన్య రూపంలో ఉంటూనే ఉన్నాడు. పగలంతా మనోబుద్దుల చేత ఆ చైతన్య భావన మరుగున పడుతుంది. నిద్రలో గమనింపు లేక అనుభవం కావటం లేదు. అందుకే అనునిత్యం మన అణువు అణువులో నిండి మన ఉనికికి కారణమైన దైవాన్ని మనం గుర్తించలేక పోతున్నాం.

మనలోనే దైవం ఉన్నది అనే భావన స్థిరపడితేచాలు. అదే మనని గమ్యానికి చేరుస్తుంది. అన్నింటినీ ఈ పంచేంద్రియాలతో అనుభవించటానికి అలవాటు పడ్డ మనం ఆ చైతన్యాన్ని, దైవాన్ని కూడా అలానే అనుభవించాలని అనుకుంటున్నాం. అయితే అన్నింటినీ అనుభవింపచేసేదే చైతన్యం కనుక దాన్ని పట్టుకోలేకపోతున్నాం. మన వీపును మనం అద్దంలో చూసుకోలేం కదా. మరో అద్దం సహాయం కావల్సిందే. అదే గురువు చేసే పని. ఈ ప్రపంచం అనే అద్దంలో నీ వెనుక ఉన్న దైవాన్ని చూసుకోలేవు. మరో అద్దంలా నీ వెనుక నిలబడి నీలోనే ఉన్న దైవాన్ని గురువు చూపుతాడు. రోజూ మనకు నిద్రలో ఆ చైతన్య స్థితే ఉంటుంది. అక్కడ అనుభవం ఉండదు. ఆ చైతన్యస్థితిని అనుభవించే గమనింపు సమాధి స్థితిలో సాధ్యమౌతుంది.

ఆత్మానుభవం ప్రతి ఒక్కరికి ప్రతిక్షణం అంతర్లీనంగా జరుగుతూనే ఉంది. ఆ రుచి మనకి తెలియని కారణంగా అది ఫలానా అని మనకి బోధపడటం లేదు. సాధనలో ఒక్కసారి ఆత్మానుభవం రుచిని తెలుసుకుంటే నిరంతరం మనలో ఉండే ఈ అనుభవాన్ని ఆస్వాదిస్తూ ఉండవచ్చు. నిత్యం మనకు ఆత్మానుభవం జరుగుతున్నా మనం ఎందుకు గుర్తించలేక పోతున్నామంటే దేహాత్మ భావనచేతనే.

రెండు చేతులు మనవే అయినా కుడి చేత్తో అలవాటైన పనిని ఎడమ చేతితో చేయాలంటే చాలా ఇబ్బంది పడతాం. కారణం... ఎడమ చేతికి



ఆ పని చేతకాక కాదు. మనం అలవాటు చేయలేదు గనుకనే! ఎడమ చేతితో అలవాటైన వారు ఆ పని సక్రమంగానే చేయగలుగుతారు. ఈ దేహంతో ప్రతి ఒక్కరికి మమేకత (కలిసిఉండటము) అలవాటైంది.

అదే చైతన్యాన్ని తెలుసుకోనివ్వకుండా దేహమే నేను (మిథ్యా నేను) అనే భావనను పెంచుతుంది. అదే లేకపోతే మనసుకు మరో ప్రక్కనున్న చైతన్యాన్ని ఈ దేహంలానే గ్రహించవచ్చు.

ఆ దైవం నీలోనే ఉన్నాడు. చైతన్య రూపుడైన దైవాన్ని దర్శించేందుకు అడ్డుగా ఉన్నది ఈ ప్రపంచం కాదు. ఆ దర్శనానికి అడ్డుగా ఉన్నదల్లా నీదేహం అనే తొలి ప్రపంచం, ఆ దేహాత్మభావనలో ఉన్న మనసులే. దీనినే రూపనామాలు అంటాం.

రూపం అంటే ఈ స్థూల దేహం కాగా నామం అంటే నేను ఫలానా అన్న దేహాత్మభావన. కాబట్టే జాగృతావస్థలో (మెళకువలో) ఈ జగత్తుపై రాగం (ఇష్టం) తప్పటం లేదు. రూపనామాలు రెండు మాయా స్వరూపాలే. ఎందుకంటే అవి నీకు శాశ్వతంగా గానీ, నిరంతరంగా గానీ ఉండటం లేదు. ఎప్పుడో మరణానంతరం అవి అదృశ్యం కావటమే కాదు, ప్రతి రోజు నిద్రలో కూడా అవి అదృశ్యం అవుతూనే ఉన్నాయి. మెళుకువలో ఈ జగత్తు, రాగంతో ఉన్న "నువ్వు" ఉంటావు. (అంటే తెలుసుకునే మనసుతో కలిసి నువ్వు ఉంటావు.) నిద్రలో అవేవి లేని నువ్వు ఉంటావు. (అంటే మనసులేని నువ్వు ఉంటావు.) తరచి ఆలోచిస్తే 'నువ్వు' ఈ రెండింటిలోనూ ఉన్నావు.

వచ్చిపోయేదీ మనసే కదా! అంటే మాయ మయ్యేది మనసే. అన్ని అవస్థలలోనూ నువ్వుగా ఉండే ఆ చైతన్యం అదృశ్యం కాదు. ఆ వచ్చిపోయే భావనను గమనించే సాక్షిగా నువ్వు ఉన్న రోజు మనసు సృష్టించే ఆ 'మాయానేను' అనేది ఉండదు.

అందుకు మనసును గమనించే సాధన అవసరం. మంత్ర జపం, యోగ సాధనల వల్ల జరిగేది ఇదే. మాయ మనసుకే గానీ, అసలు నేనుకి అంటదు. ఎవరైనా మోసగాడు నకిలీ వస్తువు అమ్మటానికి వస్తే మొదటిసారి మోసపోవటం సహజం. ప్రతిసారి మోసపోం కదా! మనసు విషయంలో మాత్రం ప్రతిసారీ మోసపోతూనే ఉంటాం.

ఎందుకంటే మన మనసే మాయను ఆశ్రయించుకొని ఉంది (దేహాత్మభావనగా). వివేకంతో ఆ మనసుని మాయ నుండి విడదీస్తే నిన్ను నువ్వు గమనించు కోగలుగుతావు. ఈ సత్యం మనకు మనంగా తెలుసుకోవాల్సిందే తప్ప కేవలం వింటే వచ్చేది కాదు.

సత్సంగాల్లో శ్రవణం చేసిన విషయాలను మననం చేసుకోవడం ద్వారా మనసుకి ఆ వివేకం కలుగుతుంది. ఏ వికారాలు లేని చైతన్య రూపుడైన ఆ భగవంతుణ్ణి) దైవాన్ని మనం అనుభవించాలే కానీ మరొకరు చూపేది కాదు. చివరికి జ్ఞానులు అయినా దాన్ని అనుభవింపచేయటంలో మనకు సహకరిస్తారే గానీ నేరుగా అనుభవం ఇవ్వరు. తెల్లకాగితం గురించి ఏమి చెప్తాం, దానిపై చిన్నదో పెద్దదో గీత ఉంటే వర్ణించగలుగుతాం. ఆత్మజ్ఞాని పరిస్థితి కూడా అంతే. ఆ అనుభవం మనం కూడా పొందాలంటే అహం మూలాన్వేషణ చేయాలి.

ఈ దేహం ఏ శక్తితో కదులుతుందో తెలుసుకోవటము, మనసుకు ఆధారం ఏమిటో కనుక్కోవటమే అహం మూలాన్వేషణ. ఫ్యాన్ తిరిగేందుకు కరెంట్, కారు నడిచేందుకు ఇంధనం ఎలా మూల కారణంగా ఉన్నాయో మన మనోదేహాల వృత్తులకు (పనులకు) ఒక కారణం ఉండాలి కదా!

అది అన్వేషిస్తే మనకి సత్యం అర్థం అవుతుంది. ఈ గీతలకు ఆధారంగా ఉన్న తెల్లకాగితంలాంటి దైవం (చైతన్యం) మనకి గోచరం అవుతుంది. ప్రపంచం అనగానే మనని మనం మినహాయించి ఎలా ఆలోచిస్తామో, నేను అనగానే అసలు చైతన్య రూపాన్ని మరిచి ఈ మనో దేహాల గురించి ఆలోచిస్తాం. మన అసలు రూపం ఇది కాదని తెలుస్తూనే ఉన్నా, అసలైన రూపం తెలియదు కదా! అందుకే ఈ మాయ తప్పటం లేదు. "నన్ను ఇలా ఎందుకుపుట్టించావు", "అసలు పుట్టకపోయినా బాగుండేది", "మళ్ళీ నీ కడుపున పుడతాను" అనే మాటల్లోనే ఈ పుట్టుకకు ముందు ఈ దేహం నేనుకాదు అని చెప్పకనే చెప్తుంటారు.

ఎందుకంటే నేను ఉంటాను కానీ మరో రూపంలో పుడ్తాను అని చెప్పటంలో నేను రూపంలేని చైతన్యం అని చెప్పకనే చెప్తున్నారు. నాకు మరణంలేదు అని వ్యక్తం అవుతుంది. అప్పటి నీ రూపం ఏమిటి అనేది తెలుసుకోవటమే అహం మూలాన్వేషణ. దీనిని అనేక పద్ధతుల్లో సాధించవచ్చు.

భక్తి, యోగ, జ్ఞాన, వైరాగ్య మార్గాలన్ని ఆ మూలానికే చేరుస్తాయి. లిమనం తెలుసుకోవలసిందల్లా ఈ జగత్తును, నిన్ను నడిపే దైవం నీ హృదయంలోనే ఉన్నాయన్న విషయాన్నే. అందువల్లనే మనం ఎక్కడ ఉండి మొక్కుకున్నా ఆయన విని తీర్చగలుగు తున్నాడు.

ఆ హృదయంలో ఉన్న దైవాన్ని తెలుసుకునే జీవన విధానమే 'భారతీయత' అని, సనాతన ధర్మమని, జీవన విధానమని అన్ని శాస్త్రాలు చెప్తున్నాయి, అదే బోధిస్తున్నాయి. నువ్వు ఎలా అనుకుంటే అలా దర్శనమిచ్చే సులభసాధ్యుడైన దైవం కనుకనే మన సంస్కృతి అన్ని రూపాల్లో దైవాన్ని కొలిచింది. నిర్గుణ స్వరూపుడైనా ఈ సృష్టికోసం సద్గుణ రూపంతో వచ్చాడు కనుకనే మనకి నిర్గుణ, సద్గుణ ఉపాసనలు రెండూ ముఖ్యమే. భక్తితో కూడిన సగుణోపాసన మన జీవన విధానాన్ని పవిత్రం చేసి మనం కోరిన రూపంలో దైవసాక్షాత్కారం చేయిస్తుంది. నిర్గుణోపాసన హృదయాన్ని పవిత్రం చేసి సత్యరూపాన్ని అనుభవంలోకి తెస్తుంది.

మనకి ఇష్టమైన ఏ రూపంలోనైనా దైవాన్ని ప్రార్థించి, పూజించి, ధ్యానించటం ద్వారా ఈ మనసుని 'నిద్ర పుచ్చితే' మూలంలోనే ఉన్న ఆదైవం తనదైన చైతన్య రూపంతో మనకి అనుభవంలోకి వస్తాడు.

**- మాధవీలత**

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 14, జనవరి 2025 ‖













సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు నారావారిపల్లె వెళ్ళిన మంత్రి లోకేష్ అక్కడ ప్రజలనుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లెలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, గ్రామీణ ఆటల పోటీలను సిఎం చంద్రబాబు, భువనేశ్వరి, మంత్రి లోకేష్, బ్రహ్మణి ఆసక్తిగా తిలకించారు. ఈ పోటీల్లో దేవాన్ష్ స్వయంగా పాల్గొని సందడి చేశాడు. గ్రామంలో కాలినడకన తిరిగి అక్కడి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. నారా, నందమూరి కుటుంబాల రాకతో నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.



























జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, జనవరి 2025 ||



గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణంలో భోగి పండుగ సోమవారం వైభవంగా జరిగింది. సన్నాయి మేళతాళాలు, భోగి మంటలు, గంగిరేద్దుల విన్యాసాలు, హరిదాసుల ఆట పాటలు, చిన్నారులకు భోగిపళ్లతో ఎన్టీఆర్ స్టేడియం పండగ శోభతో అలరారింది. ప్రత్యేక ఆకర్షణగా సంబరాల్లో ఎక్కువ మంది సాంప్రదాయక దుస్తులు ధరించి అలరించారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి, కమిషనర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.









నారావారిపల్లి లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వారి సతీమణి శ్రీమతి భువనేశ్వరి, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బహుమతుల ప్రదాన దృశ్యాలు













# తిరుమల బౌద్ధ క్షేత్రం కానేకాదు

Tirupati Balaji Was A Buddhist Shrine%µ ఈ పేరుతో K. Jamanadas అనే వ్యక్తి ఎప్పుడో రాసిన పుస్తకానికి తెలుగులో వచ్చిన అనువాద పుస్తకం కారణంగా ఇటీవల హైదరాబాద్ బుక్ ఫెయిర్లో నిరసన తెలుపబడిన విషయంగా చర్చ జరుగుతున్న సందర్భంలో కొందరు నన్ను అసలు విషయం చెప్పమన్నారు.

'మౌలికంగా చారిత్రికంగా తిరుపతి బౌద్ధ క్షేత్రం ఎంత మాత్రమూ కాదు' అన్న సత్యాన్ని చిత్త స్వాధీనం, తెలివిడి, తెలివి ఉన్న మామూలు మనుషులు అవగతం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. లోగడ ఈ విషయంపై సాక్షిలో సహేతుకంగా రాశాను.

Tirupati Balaji Was A Buddhist Shrine అనడమే 'చదువు', 'బుద్ధి' లేకపోవడాన్ని గట్టిగా తెలియజేస్తోంది! Tirupati Was A Buddhist Shrine అనాలి. Shrine అంటే దైవం పరమైన స్థలం అని అర్థం. Balaji అన్నది విగ్రహాన్ని సూచిస్తుంది. Tirupati Balaji is not a shrine and can not be a shrine. Tirupati, strictly, is a place not even a shrine. మతి, చదువు, తెలివిడి, తెలివి ఉంటే ఈ మామూలు విషయాలు తెలుస్తాయి. రచయిత జమనాదాస్ కు అవి లేవని తెలుస్తూనే ఉంది. మతి, చదువు, తెలివిడి, తెలివి లేని జమనాదాస్ ఏం రాసుంటాడో మనం ఊహించుకోవచ్చు.

Tirupati Was A Buddhist Shrine అనే వికృతాన్ని, విదూషకత్వాన్ని తెలుగులోకి అనువదించిన వ్యక్తైనా గ్రహించి ఉండాలి. సాధారణంగా (in general) హిందూ వ్యతిరేకులకు చదువు, విచక్షణ,ఇంగితం, సరైన ఆలోచన ఉండవు. వాళ్లకు ఉన్మాదం, చెడ్డతనం, వక్రత, భ్రష్టత్వం వంటివే ఉంటాయి. హిందూ వ్యతిరేకత మన దేశంలోని కొందరికి మానసిక రోగం, మనో వైకల్యం, డబ్బు సంపాదించే మార్గం. అసలు శీర్షికే బుద్ధి, చదువు లేకుండా ఉన్న Tirupati Balaji Was A Buddhist Shrine పుస్తకం ఎలాంటిదో? ఏ పాటిదో? ఏ లోపాయకారీ కారణాలతో రాయబడి ఉంటుందో పసి గట్టడం పెద్ద కష్టమేమీ కాదు.

ఇక అసలు విషయంలోకి వెళదాం...

లోగడ సాక్షి వెబ్ ఎడిషన్‌లో తిరుమల గుఱించి నేను రాసిన వ్యాసం

తిరుమల వేంకటమే అక్కడున్నది వేంకటేశ్వరుడే

తిరుమలపై కొన్ని అసత్య కథనాలు ప్రచారంలో ఉన్న, ప్రచారంలోకి వస్తున్న పూర్వ రంగంలో తిరుమల గుఱించి సరైన విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక విషయంపై తెలివి లేకుండా ఏదో అనుకోవడమూ, అసత్యాల్ని ప్రచారం చెయ్యడమూ పెనుదోషాలు. తిరుమలలో దైవం వేంకటేశ్వరుడు కాదు అది అమ్మవారు అనీ, అక్కడ ఉన్నది సుబ్రహ్మణ్య స్వామి అనీ, 9వ శతాబ్ది వరకూ అది బౌద్ధ క్షేత్రం ఆ తరువాతి కాలంలో దాన్ని వేంకటేశ్వరుడి ఆలయంగా మార్చేశారు అనీ విన వస్తున్నవి పూర్తిగా అసత్యాలు అని తెలుసుకోగలిగే ఆధారాలు ఉన్నాయి! తిరుమల విషయమై తెలివిడిలోకి వెళదాం రండి...

వామన, గరుడ పురాణాల్లో వేంకటాచల క్షేత్ర ప్రస్తావన ఉంది. బ్రహ్మాండ, వరాహ పురాణాల్లో 'వేంకట' శబ్దానికి వివరణలున్నాయి. "వికటే" అనేదే "వేంకట" పదానికి పూర్వ రూపమనీ, "వేం" అంటే పాపం "కటతి" అంటే కాల్చేది అనీ చెప్పబడింది. పురాతనమైన తమిళ కావ్యాల్లో వేంకటాద్రి ప్రస్తావన ఉంది.

సాధారణ శకం 2వ శతాబ్దికి చెందింది తమిళ్ష్ సంగ కాల సాహిత్యం. ఆ సంగ కాలంలోని ఒక తమిళ్ష్ కవి కల్లాడనర్ రాసిన అగనానూరు కావ్యంలో 83వ పద్యం (సెయ్యుళ్)లో శ్రీ వేంకటగిరి పైన ఒక ఆటవిక తెగ యువరాజు విహరించిన విశాలమైన మంచి



ప్రదేశంలోని వేంకటం అని సూచిస్తూ "తిరువేంగడమలై కళ్షియినుమ్ కల్లా ఇళయర్ పెరుమగన్ పుల్లి వియందలై నన్ నాట్టు వేంగడం" అని చెప్పబడ్డది. ఇక్కడ శ్రీ వేంకటగిరి ప్రసక్తీ, వేంకటం ప్రసక్తీ కనిపిస్తున్నాయి.

ఆ కావ్యంలో మరికొన్ని చోట్ల కూడా ఈ వేంకట శబ్దం చెప్పబడ్డది. అంతే కాదు ఆ రచనలో "ఏళ్షిర్ కున్దం" అంటే ఏడుకొండలు అన్న ప్రస్తావన కూడా ఉంది. ఈ సంగ కాల సాహిత్యం అన్నది కొందరు రచయితల రచనల సంకలనం. సంగ కాల సాహిత్యం సాధారణ శకం 2వ శతాబ్ది కన్నా పూర్వంది అంటున్న పరిశీలనలు కూడా ఉన్నాయి.

ఈ తమిళ్ష్ సంగ కాల సాహిత్యంలో మరి కొందరు కవులు కూడా వేంగడం (వేంకటం) గురించి ప్రస్తావించారు. "ఉత్తర వేంకటం నుంచి దక్షిణ కన్యాకుమారి మధ్యన ఉంది తమిళ్ష్ మాట్లాడే మంచి లోకం (వడ వేంగడం తెన్ కుమరి / ఆయిడై తమిళ్ష్ కూఱుమ్ నల్ ఉలగం)" అనే లోకోక్తి చాల పాత నాళ్లలోనే తమిళ్ష్‌లో ఉంది.

సాధారణ శకం 3వ శతాబ్దిలో ఇళంగో కవి రాసిన తమిళ్ష్ కావ్యం సిలప్పదిగారమ్‌లో వేంకటేశ్వరుడి వర్ణన ఉంది. ఆ రచనలో "తిరువరంగత్తిల్ కిడంద తిరుక్కోలముమ్, వేంగడత్తిల్ నిన్ఱ తిరుక్కోలముమ్" అని ఉంది. అంటే శ్రీరంగంలో (తిరువరంగత్తిల్) పడుకుని ఉన్న పవిత్ర రూపమూ, వేంకటంలో (వేంగడత్తిల్) నుంచుని ఉన్న పవిత్ర రూపమూ అని అర్థం. ఆ రచనలో నుంచుని ఉన్న ఈ రూపంపై వర్ణన పునరావృతం అయింది.

వేంకటమూ, వేంకటేశుడూ గుఱించి 2, 3 శతాబ్దులకు లేదా అంతకు పూర్వకాలానికి చెందిన తమిళ్ష్ కావ్యాలలో ప్రస్తావన ఉంది. అటు తరువాత 3–8 శతాబ్దులకు చెందిన ఆళ్వారుల కాలానికి వేంకటేశుడు వేంకటాద్రితో సహా ప్రసిద్ధమయ్యాడు. ఆళ్వారులు వందల పాసురాల్లో వేంకటేశుణ్ణి కీర్తించారు. ఈ ఆళ్వారుల్లో తొలి తరానికి చెందిన పేయ్ ఆళ్వార్ తిరుమలై అనే పదాన్ని వాడారు. పేయ్ ఆళ్వార్ సాధారణ శకానికి పూర్వం 300 – 200 మధ్య కాలం వారు అని కొన్ని పరిశీలనలు తెలియజేస్తున్నాయి.

తిరుమలై లేదా తిరుమల, తిరుపతి అన్నవి తమిళ పదాలు. తిరు అంటే శ్రీ అని, ఉన్నతమైన అని, మేలిమి అని, పవిత్రమైన అని అర్థాలు. తిరుమలై అంటే శ్రీ పర్వతం లేదా పవిత్రమైన పర్వతం, ఉన్నతమైన పర్వతం లేదా మేలికొండ అనీ, తిరుపతి అంటే శ్రీపతి లేదా పవిత్రమైన, ఉన్నతమైన నాథుడు అనీ అర్థాలు.

ఈ వివరణల ద్వారా కొందరు ప్రచారం చేస్తున్నట్టుగా 9వ శతాబ్ది వఱకూ బౌద్ధ క్షేత్రంగా ఉండి ఆ తరువాత అది వేంకటేశం అవలేదని తేట తెల్లంగా తెలియవస్తోంది. అది అమ్మవారి ఆలయమో సుబ్రహ్మణ్య ఆలయమో కాదు అని కూడా తెలుస్తోంది. అన్నమయ్య "తిరు వేంకటశుడు" అనే పాడారు కదా? అది అమ్మవారో లేదా సుబ్రహ్మణ్యస్వామో అయుంటే అన్నమయ్య వంటి కవికి, భక్తునికి, జ్ఞానికి ఆ విషయం తెలియకుండా ఉంటుందా?

అన్నమయ్య కాలానికి తిరుమల దైవం వేంకటేశుడే అని అప్పటి ప్రజలకు బాగా తెలుసు అని మనం గ్రహించాలి. నిజం కానిది, ప్రజల్లో లేనిది అయిన తిరుమల బౌద్ధ క్షేత్రం అనే అబద్ధాన్ని ఇటీవల కొందరు సృష్టించారని స్పష్టంగా అర్థమౌతోంది. తిరుమల అమ్మవారి ఆలయమో, సుబ్రహ్మణ్య ఆలయమో, ఏ బౌద్ధ క్షేత్రమో, మఱొకటో కాదు. తిరుమల వేంకటమేబీ అక్కడున్నది వేంకటేశ్వరుడే.

- రోచిష్మాన్
9444012279



## పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే ఆఫీస్‌పై దాడి!

పెదకూరపాడు, మహానాడు: గుంటూరులో పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆఫీస్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఐదుగురు వ్యక్తులు కర్రలతో వచ్చి దాడి చేసినట్లు సమాచారం. కారు డ్రైవర్ కు తీవ్రంగా గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 'సంక్రాంతి'తో సంప్రదాయాలు పదిలం

- దేగల ప్రభాకర్

గుంటూరు, మహానాడు: ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ వాతావరణంలో తలపిస్తూ, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల



కీర్తనలు, రంగవళ్లులు కనువిందు చేశాయి.

తెలుగు వారి సంస్కృతీసంప్రదాయాలు అంతరించిపోకుండా భావి తరాలకు తెలియజేయడం, వారు పాటించేలా చేయడమే లక్ష్యంగా వేడుకలను నిర్వహించినట్టు ప్రభాకర్ తెలిపారు. తమ చిన్ననాటి మధుర స్మృతులు గుర్తుకు వచ్చాయని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ మనం వేసే రంగు రంగుల ముగ్గుల తరహాలో సంక్రాంతి నాడు మన జీవితాల్లో సంతోషాల హరివిల్లులు వెల్లివిరియాలని అన్నారు. కనుమ పండుగ మనం కన్న కలలను సాకారం చేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
08
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 14, జనవరి 2025 ||

## 'గేమ్ చేంజర్'కు బెదిరింపులు

కోట్లకు కోట్ల రూపాయల ఖర్చుచేసి గ్లోబల్ రేంజ్‌లో ఇమేజ్ ఉన్న ఒక స్టార్ హీరో మూడేళ్లకు పైగా కష్టపడి చేసిన సినిమా విడుదల రోజు నెట్టింట లీక్ అయితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

సంక్రాంతికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన 'గేమ్ చేంజర్ విడుదల రోజే ఆన్‌లైన్‌లో పైరసీ ప్రింట్ లీక్ అయ్యింది. దీని వెనుక సుమారు 45 మందితో కూడిన ఒక ముఠా ఉంది. గేమ్ చేంజర్' విడుదల ముందు నిర్మాతలతో పాటు చిత్ర బృందంలోని కీలక వ్యక్తులు కొందరికి సోషల్ మీడియా, అలాగే వాట్సాప్‌లలో కొంత మంది నుంచి బెదింపులు వచ్చాయి. తాము అడిగిన అమౌంట్ ఇవ్వకపోతే సినిమా పైరసీ ప్రింట్ లీక్ చేస్తామని గొడవకు దిగారు. 'గేమ్ చేంజర్' విడుదలకు రెండు రోజుల ముందు సినిమాలో కీలక ట్విస్టులను సోషల్ మీడియా అకౌంట్‌లలో షేర్ చేశారు. ఇక విడుదలైన తర్వాత హెచ్‌డి ప్రింట్ లీక్ చేయడమే కాదు... టెలిగ్రామ్, సోషల్ మీడియాలో ఆడియన్స్ అందరికీ షేర్ చేశారు. 'గేమ్ చేంజర్' చిత్ర బృందాన్ని బెదిరించిన, పైరసీ ప్రింట్ లీక్ చేసిన 45 మంది మీద ఆధారాలతో సహా సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది టీం. ఆ 45 మంది కలిసి ఓ ముఠాగా ఏర్పడి 'గేమ్ చేంజర్' మీద నెగెటివిటీ స్ప్రెడ్ చేశారా? పైరసీ ప్రింట్ లీక్ చేశారా? లేదంటే వాళ్ళ వెనుక ఎవరైనా ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది.




## 'మజాకా' అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ - సందీప్ కిషన్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ



చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్ . మజాకా హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధ రావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించారు. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ..అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఇది నా 30వ సినిమా. దీన్ని ఒక భాధ్యతగా భావిస్తున్నాను. నా గత సినిమాలు భైరవకోన, రాయన్ మంచి రిజల్ట్ ఇచ్చాయి. ఆడియన్స్ నా నుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. ముప్పై సినిమాలు చేయడం అంటే ప్రేక్షకులు ఇచ్చిన వరం. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. 'మేము వయసుకు వచ్చాం' సినిమా చూసినప్పటి నుంచి త్రినాథ్‌తో పని చేయాలని వుండేది. ఫైనల్‌గా 'మజాకా'తో కుదిరింది. ఖచ్చితంగా పోస్టర్ పై చాలా పెద్ద నెంబర్ కనిపిస్తుంది. అందరికీ థాంక్ యూ' అన్నారు.

## 'నాగబంధం' నుంచి రుద్రగా విరాట్ కర్ణ

హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ 'నాగబంధం' నుంచి రుద్రగా యువ హీరో విరాట్ కర్ణ ప్రీ-లుక్ ఇటీవల విడుదలై మంచి బజ్ క్రియేట్ చేసింది. పాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్-స్కేల్ ప్రాజెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రానా దగ్గుబాటి లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో విరాట్ కర్ణ ఫెరోషియస్ రగ్గడ్ అవతార్ లో సాలిడ్ ఫిజక్ తో కనిపించారు. యాక్షన్-ప్యాక్డ్ పోస్టర్ లో అతని సిక్స్-ప్యాక్ అబ్స్ ప్రజెంట్ చేస్తోంది. కర్ణను స్టన్నింగ్ అవతార్‌లో, సముద్రంలో భయంకరమైన మొసలితో పోరాడుతున్నట్లు చూపిస్తున్న ఫస్ట్ లుక్ అదిరిపోయింది. తన ఒట్టి చేతులు, తాడుతో మొసలి నోరు తెరిచి పట్టుకున్న రుద్ర డేరింగ్ నేచర్ ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేసింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వంచర్ గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్ తీసుకువస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి నిక్ స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా గర్వంగా సమర్పిస్తున్నారు.





## రాష్ట్రాలు దాటిన 'బేబి' వైష్ణవి చైతన్య క్రేజ్

తెలుగు చిత్ర పరిశ్రమలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావడమన్నది మిరాకిల్ అన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయి. అందం, అభినయం ఉన్నప్పటికీ తెలుగు భామలను దర్శక నిర్మాతలు ఎందుకో పట్టించుకోవడం లేదు. కానీ కొందరు తెలుగు అమ్మాయిలు మాత్రం ఇలాంటి వాటికి అతీతమని నిరూపిస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎప్పటికైనా అవకాశాలు అవే వెతుక్కుంటూ వస్తాయని ప్రూవ్ చేస్తున్నారు. ఇలాంటి వారిలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్యకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. లవ్ ఇన్ 143 అవర్స్, ది సాఫ్ట్‌వేర్ డెవలపర్, అరెరె మానస, మిస్సమ్మ వంటి షార్ట్ ఫిల్మ్స్ వైష్ణవి చైతన్యకు పాపులారిటీ తెచ్చిపెట్టాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టుకుని చిన్న పాత్రయినా సరే ఒప్పుకుని తన ముద్ర వేసింది.







## ఇండియన్ ఇండస్ట్రీలో మొదటి 500 కోట్లు కలెక్ట్ చేసిన సినిమాలు



ప్రస్తుతం ఇండియన్ మార్కెట్‌లో భారీ సినిమాకు హిట్ టాక్ వస్తే 1500 కోట్లకు పైగానే కలెక్షన్లు అందుకుంటున్నాయి. రీసెంట్‌గా పుష్ప 2 1800 కోట్ల మార్క్‌ను టచ్ చేయడంతో ఈ ట్రెండ్ స్పష్టమైంది. అయితే ఒకప్పుడు 500 కోట్ల మార్క్ అనేది చాలా ప్రత్యేకమైనదిగా భావించబడింది. మొదటగా ఈ రికార్డును బాలీవుడ్‌లో ఆమిర్ ఖాన్ సాధించారు. ఇండియన్ ఇండస్ట్రీల వారిగా మొదటిసారి 500 కోట్లు అందుకున్న సినిమాలు ఈ విధంగా ఉన్నాయి. బాలీవుడ్ నుంచి ధూమ్ 3 2013లో విడుదలైన ధూమ్ 3 బాలీవుడ్‌లోనే మొదటిసారి 500 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రం. అమీర్ ఖాన్ డిఫరెంట్ యాక్టింగ్ స్కిల్స్, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, వరల్డ్ రేంజ్ ఆడియెన్స్ కు తగిన గ్రాండ్ విజువల్స్ ఈ సినిమాను భారీ విజయంగా నిలిపాయి. ధూమ్ సిరీస్‌లో మూడో భాగంగా వచ్చిన ఈ సినిమా, భారతీయ ప్రేక్షకులతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ప్రభావం చూపించింది. టాలీవుడ్ నుంచి బాహుబలి బాహుబలి: ది బిగినింగ్ 2015లో భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త ట్రెండ్ ను ప్రారంభించింది. రాజమౌళి దర్శకత్వంలో, ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా నటనతో టాలీవుడ్‌ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది. అత్యున్నత సాంకేతికత, విలువలు కలిగిన కథనంతో ఈ సినిమా మొదటిసారిగా టాలీవుడ్ నుంచి 500 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ సినిమా తరువాత వచ్చిన బాహుబలి 2 అయితే ఆ రికార్డులను మరింతగా అధిగమించింది. కోలీవుడ్ నుంచి 2.0 2018లో రజనీకాంత్, అక్షయ్ కుమార్ ముఖ్య పాత్రల్లో నటించిన 2.0 కోలీవుడ్ నుంచి 500 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి చిత్రం. శంకర్ విజువల్ ఫీస్ట్, రజనీకాంత్ క్రేజ్, అద్భుతమైన విఎఫ్ఎక్స్ వర్క్ ఈ సినిమాను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాయి. భారతీయ సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో ఇది ఓ బిగ్ మూవీగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ఈ చిత్రానికి విశేష ఆదరణ లభించింది. సాండల్‌వుడ్ నుంచి కేజీఎఫ్ 2 2022లో విడుదలైన కేజీఎఫ్ చాప్టర్ 2 సాండల్‌వుడ్ నుండి 500 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి చిత్రం. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో యశ్ నటన, పవర్‌ఫుల్ స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మాస్ అప్పీల్‌ను తీసుకు వచ్చాయి. ఈ చిత్రం కేవలం భారతీయ మార్కెట్‌ను కాదు, అంతర్జాతీయ మార్కెట్‌ను కూడా కదిలించింది. సాండల్ వుడ్‌లోనే కాదు, పాన్ ఇండియా స్థాయిలో ఒక పెద్ద విజయంగా నిలిచింది. ఇవి చూసినప్పుడు, ఇండియన్ సినిమా ఇండస్ట్రీల అభివృద్ధి, వారి మార్కెట్ విస్తరణ స్పష్టంగా కనిపిస్తోంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్, కోలీవుడ్, సాండల్‌వుడ్ వరకు భారతీయ సినిమాలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. 500 కోట్ల క్లబ్ అప్పట్లో ప్రత్యేకమైన మైలురాయిగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం పాన్ ఇండియా హీరోలకు 1000 కోట్ల మార్క్ సాధించడం మినిమమ్ టార్గెట్‌గా మారింది.





Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144